సూర్య
3rd ANNIVERSARY CELEBRATIONS
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు




అమరావతికి కొత్త రైల్వేలైన్.. ప్రధానికి కృతజ్ఞతలు తెలిపిన చంద్రబాబు, పవన్


CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | శుక్రవారం 25 అక్టోబర్, 2024 | సంపుటి : 03 / సంచిక : 267 / పేజీలు : 8 / వెల : రూ.5/-




## జానీ మాస్టర్‌కు... బెయిల్ మంజూరు

కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ కు బెయిల్ మంజూరు అయ్యింది. ఈనెల 25న అతడు చంచల్ గూడ జైలు నుంచి విడుదల కానున్నట్లు సమాచారం. లేడీ కొరియో గ్రాఫర్ పై లైంగిక వేధింపుల కేసులో జానీ మాస్టర్ అరెస్ట్ అయిన విషయం తెలిసిందే.

2



## ఏపీపీఎస్సీ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన అనురాధ


**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(ఏపీపీఎస్సీ) ఛైర్ పర్సన్‌గా విశ్రాంత ఐపీఎస్ అధికారిణి ఎ.ఆర్.అనురాధ బాధ్యతలు చేపట్టారు. విజయవాడ బందర్ రోడ్డులోని ఏపీపీఎస్సీ కార్యాలయంలోని ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు ఏపీపీఎస్సీ కార్యదర్శి జె.ప్రదీప్ కుమార్.. ఆమెతో పదవీ ప్రమాణస్వీకారం చేయించారు. ఎ.ఆర్.అనురాధకు బోర్డు సభ్యులు, కార్యదర్శి, సహ అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు. అనంతరం ఏపీపీఎస్సీలో ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న నియామకాలపై బోర్డు సభ్యులు, అధికారులతో

# అల్లకల్లోలం..!!

## దూసుకొస్తున్న తీవ్ర తుఫాన్ దానా..

### ఈ ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు..

- బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తీవ్ర తుఫాన్‌గా బలపడింది
- దానా తుఫాన్ తీరం వైపునకు దూసుకొస్తోంది
- గురువారం అర్ధరాత్రి పూరి-సాగర్ ఐలాండ్ దగ్గర తీరందాటనుంది
- తీరందాటే సమయంలో 100 నుంచి 120 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు
- దానా ప్రభావం ఒడిశా-బెంగాల్ రాష్ట్రాలపై ఎక్కువగా పడింది
- ఒడిశాలోని పారాదీప్‌లో అత్యధికంగా 62 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది
- ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడాలని అధికార యంత్రాంగానికి ఆదేశాలు జారీ
- ఏపీపై దానా తుఫాన్ స్వల్ప ప్రభావం చూపుతుంది : విశాఖ వాతావరణ కేంద్రం



అల్లకల్లోలం.. దానా తుఫాన్ తీరం వైపునకు దూసుకొస్తోంది.. పెను తుఫాన్‌గా మారి ఒడిశా, బెంగాల్ రాష్ట్రాలకు దడపుట్టిస్తోంది. తీవ్రతుఫాన్ తీరం దాటక ముందే చాలాచోట్ల వర్షాలు దంచి కొడుతున్నాయి. ఈ తీవ్ర తుఫాన్‌తో ఆంధ్రప్రదేశ్ లో సైతం భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది..

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తీవ్ర తుఫాన్‌గా బలపడింది. దానా తుఫాన్ తీరం వైపునకు దూసుకొస్తోంది. గురువారం అర్ధరాత్రి పూరి-సాగర్ ఐలాండ్ దగ్గర తీరం దాటనుంది. తీరందాటే సమయంలో 100 నుంచి 120 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయి. దానా ప్రభావం ఒడిశా-బెంగాల్ రాష్ట్రాలపై ఎక్కువగా పడింది. ఒడిశాలోని పారాదీప్‌లో అత్యధికంగా 62 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. కేంద్రపరా జిల్లాలోని రాజ్‌నగర్‌లో కేవలం నాలుగు గంటల్లో 24 మిల్లీమీటర్ల వర్షం కురిసిందని వాతావరణ శాఖ తెలిపింది. తుఫాన్‌పై ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ హైలెవల్ మీటింగ్ నిర్వహించారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడాలని రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖలకు ఆదేశాలు జారీ చేశారు ముఖ్యమంత్రి. ఇప్పటికే తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లోని 14 జిల్లాలకు చెందిన 10 లక్షల మందిని

..2వ పేజీలో

## అందులోకి వెళ్తే...! జీవితం గోల్ మాల్..!

- వివిధ బ్రాంచ్ లో మిగిలిన ఓల్డ్ స్టాక్ తో వ్యాపారం..?
- బ్రాడెడ్ అంటూ ఏజెన్సీ ప్రజలను మోసం చేస్తున్న కార్పొరేట్..?
- ప్యాకేజ్డ్ కమోడీటిస్ చట్టాన్ని తుంగలో తొక్కుతున్న వైనం..!
- కార్పొరేట్ వస్త్ర మాల్ కు అధికారుల అండదండలు పుష్కలం..!
- ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి..?

**మణుగూరు అక్టోబర్ 24 సూర్య న్యూస్:** మేడిపండు చూడ మేలిమై ఉండు.. పొట్ట విప్పి చూడ పురుగులుండు అన్న






చందంగామారింది ఓ షాపింగ్ మాల్ నిర్వాహకుల తీరు.! ఏజెన్సీ లో జి ప్లస్ 3 బహుళ అంతస్తు భవనం.. జిగేల్మనిపించే వెలుగులు.. ఆకర్షణీయమైన రంగురంగుల వస్త్రాలు..షాపింగ్ మాల్ వద్దకు వెళ్లగానే సెక్యూరిటీ గార్డు నుంచి సిబ్బంది వరకు అతి మర్యాదలు.. అత్యంత సుందరమైన ఈ షాపింగ్ మాల్ చూస్తే ఇక్కడే వస్త్రాలను కొనుగోలు చేయాలనే రీతిలో నిర్వాహకులు తీర్చిదిద్దారు. కాని వస్త్రాల నాణ్యతలో మాత్రం అంతా డొల్లతనమే.! ఇక్కడ ఒక్కసారి షాపింగ్ చేస్తే మరోసారి ఇక్కడికి రాకూడదనే విధంగా నాణ్యత లేని వస్త్రాలను

..2వ పేజీలో




## ఏపీ హైకోర్టుకు ముగ్గురు కొత్త జడ్జిల నియామకం..

### కేంద్ర న్యాయశాఖ మంత్రి ట్వీట్

**ఢిల్లీ:** ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు ముగ్గురు కొత్త న్యాయమూర్తులు నియమితులయ్యారు. ప్రస్తుతం ఏపీ హైకోర్టులోనే న్యాయవాదులుగా సేవలందిస్తున్న కుంచం మహేశ్వరరావు, తూట చంద్ర ధనశేఖర్, చల్లా గుణరంజన్‌లను అదనపు జడ్జిలుగా నియామకానికి రాష్ట్రపతి ఆమోదం లభించింది. వీరి నియామకం కోసం ఇటీవల సుప్రీంకోర్టు కొలీజియం కేంద్రానికి సిఫారసు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్రపతి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిలతో చర్చించిన తర్వాత వీరిని ఏపీ హైకోర్టులో అదనపు జడ్జిలుగా నియమిస్తున్నట్లు కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ 'ఎక్స్'లో వెల్లడించారు. అలాగే, కర్ణాటక హైకోర్టులో అదనపు జడ్జిగా ఉన్న జస్టిస్ సిద్ధయ్య రాచయ్యను అదే హైకోర్టులో శాశ్వత జడ్జిగా నియమించినట్లు తెలిపారు. ప్రస్తుతం ఏపీ హైకోర్టులో 26 మంది న్యాయమూర్తులు పనిచేస్తున్నారు. వీరిలో సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ నరేందర్ పేరును ఉత్తరాఖండ్ హైకోర్టు సీజేగా ఇటీవల సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసిన విషయం తెలిసిందే. తాజాగా వీరి నియామకంతో హైకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 29కి చేరింది. ఏపీ హైకోర్టులో మొత్తం 37 మంది జడ్జీల నియామకానికి ఆమోదం ఉంది.


## ఆంధ్రప్రదేశ్‌కి కేంద్రం... గుడ్ న్యూస్..!!



### అమరావతి రైల్వే లైన్‌కు కేబినెట్ ఆమోదం

- ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది
- రూ.2,245 కోట్లతో అమరావతికి కొత్త రైల్వే లైన్ మంజూరు
- రాజధాని నిర్మాణ పనులను పునఃప్రారంభించారు ముఖ్యమంత్రి
- దాదాపు ఏడేళ్ల గ్యాప్ తరువాత ఆ ప్రాజెక్ట్ పనులను మళ్లీ ప్రారంభించారు
- ఈసారి పనులు ఆగడం కాదు.. టార్గెట్ లోపు పూర్తిచేయాలనే టార్గెట్
- అమరావతి ప్రగతికి రైల్వే ద్వారా పనుల వేగాన్ని పెంచింది
- ఈ రైల్వే లైన్ కారణంగా అమరావతికి చెన్నై, కొలకత్తా,
- హైదరాబాద్, ఢిల్లీ నగరాలతో అనుసంధానం చేయనున్నారు
- వచ్చే మూడేళ్లలో అమరావతికి రైల్వే ట్రాక్ పూర్తి చేసేందుకు కసరత్తులు
- కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్

2లో



ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రూ.2,245 కోట్లతో అమరావతికి 57 కి.మీ కొత్త రైల్వే లైన్ ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపినట్టు రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. హైదరాబాద్, కోల్‌కతా, చెన్నై సహా దేశంలోని ప్రధాన మెట్రో నగరాలతో రాజధాని అమరావతిని కలుపుతూ కొత్త రైల్వే ప్రాజెక్టు చేపట్టనున్నట్టు రైల్వే మంత్రి వెల్లడించారు. ఇందులో భాగంగా కృష్ణానదిపై 3.2 కి.మీ పొడవైన వంతెన నిర్మాణం చేపట్టనున్నారు. ఈ రైల్వే లైన్‌తో దక్షిణ, మధ్య, ఉత్తర భారత్‌తో అనుసంధానం మరింత సులువు కానుంది. అమరావతి స్తూపం, ఉండవల్లి గుహలు, అమరలింగేశ్వరస్వామి ఆలయం, ధ్యానబుద్ధ ప్రాజెక్టుకు వెళ్లే వారికి సులువైన మార్గంగా అభివృద్ధి చేయనున్నారు. మచిలీపట్నం, కృష్ణపట్నం, కాకినాడ పోర్టులను అనుసంధానిస్తూ ఈ రైల్వేలైన్ ఏర్పాటు కానుంది.

**అమరావతి :** 2.ం వర్షన్ నడుస్తోందిప్పుడు. రాజధాని నిర్మాణ పనులను పునఃప్రారంభించారు ముఖ్యమంత్రి చంద్రబాబు. తుళ్లూరు మండలం లింగాయపాలెం-ఉద్దండరాయునిపాలెం వద్ద 160 కోట్ల రూపాయలతో సీఆర్‌డీఏ కోసం జీం7 బిల్డింగ్ పనులను 2017లో ప్రారంభించారు. దాదాపు ఏడేళ్ల గ్యాప్ తరువాత ఆ ప్రాజెక్ట్ పనులను మళ్లీ ప్రారంభించారు. ఈసారి పనులు ఆగడం కాదు.. టార్గెట్ లోపు పూర్తిచేయాలనే టార్గెట్ కూడా పెట్టారు. ఈ క్రమంలోనే అమరావతి మీదుగా కొత్త రైల్వే లైన్‌కు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఎర్రుపాలెం, అమరావతి, నంబూరు మధ్య 57 కిలోమీటర్ల పొడవున కొత్త రైల్వే లైన్ నిర్మాణానికి కేంద్ర గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దాదాపు రూ. 2,245 కోట్లతో రైల్వే లైన్ నిర్మాణానికి నిధులు కేటాయిస్తూ మోదీ సర్కార్ నిర్ణయం తీసుకుంది. అమరావతి ప్రగతికి రైల్వే ద్వారా పనుల వేగాన్ని పెంచింది. ప్రస్తుతం

సూర్య



# ఏపీకి కేంద్రం గుడ్ న్యూస్..!!

**(మొదటిపేజి తరువాయి)** అమరావతికి వెళ్లే రైలు మార్గాన్ని రూపొందించేందుకు భారతీయ రైల్వే సంస్థ వేగంగా అడుగులు వేస్తోంది. ముఖ్యంగా ఎర్రుపాలెం, అమరావతి, నంబూరు మధ్య ప్రాంతాలలో రైలు మార్గానికి అవసరమైన భూమిని సేకరించాలని ఇప్పటికే రైల్వే శాఖ కార్యాచరణ మొదలు పెట్టింది. ఇప్పటికే గుంటూరు జిల్లాలోని 97 గ్రామాలలో భూసేకరణకు నోటిఫికేషన్ ఇవ్వటంతో భూసేకరణలో వేగం పుంజుకోనుంది. కొత్త రైల్వే లైన్ ద్వారా ప్రజలు ఆంధ్రప్రదేశ్‌లోని రాజధా ని నగరం అమరావతికి సులభంగా ప్రయాణించేందుకు వీలవుతుంది. కొత్త రైల్వే లైన్ భాగంగా కృష్ణా నదిపై కృష్ణా నదిపై 3.233 కి.మీ పొడవైన బ్రిడ్జి నిర్మాణం చేపట్టనున్నారు. ఈ రైల్వే లైన్ కారణంగా అమరావతికి చెన్నై, కొలకత్తా, హైదరాబాద్, ఢిల్లీ నగరాలతో అనుసంధానం చేయనున్నారు. గుంటూరు, పల్నాడు, కృష్ణా, ఖమ్మం జిల్లాల మీదుగా కొత్త రైలు మార్గాన్ని నిర్మించేందుకు దాదాపు 450 హెక్టార్ల భూమిని వినియోగించుకోనున్నారు.



ఈ ప్రాజెక్టుకు అవసరమైన భూమిని సేకరించటం కోసం దాదాపు 2000 కోట్ల రూపాయలకు పైగా ఖర్చు అవుతుందని రైల్వే శాఖ ఇది వరకే అంచనా వేసింది. ఈ కొత్త రైల్వే లైన్ లో మొత్తం తొమ్మిది స్టేషన్లు ఉండనున్నాయి. పెద్దాపురం, చిన్నరావులపాలెం, గొట్టి ముక్కల, పరిటాల, కొత్తపేట, వడ్డమాను, అమరావతి, తాడికొండ, కొప్పురావూరు స్టేషన్లు ఈ రైల్వే లైన్ లో ఉంటాయి. వీటిలో అమరావతిని ప్రధాన స్టేషన్‌గా అభివృద్ధి చేయటానికి రైల్వే నిర్ణయం తీసుకుంది. 2029 నాటికి అమరావతి నగరాన్ని AI నగరంగా సుందరంగా తీర్చిదిద్దాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పించారు. వచ్చే మూడేళ్లలో అమరావతికి రైల్వే ట్రాక్ పూర్తి చేసేందుకు రైలు శాఖ కసరత్తు చేస్తోంది.

## జానీ మాస్టర్‌కు బెయిల్ మంజూరు

**కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ కు బెయిల్ మంజూరు అయ్యింది. ఈనెల 25న అతడు చంచల్ గూడ జైలు నుంచి విడుదల కానున్నట్లు సమాచారం. లేడీ కొరియోగ్రాఫర్ పై లైంగిక వేధింపుల కేసులో జానీ మాస్టర్ అరెస్ట్ అయిన విషయం తెలిసిందే.**





టాలీవుడ్ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌కు బెయిల్ మంజూరు చేసింది హైకోర్టు. లేడీ అసిస్టెంట్ కొరియోగ్రాఫర్ పై లైంగిక వేధింపుల కేసులో జానీ మాస్టర్ అరెస్టయిన అయిన సంగతి తెలిసిందే. జానీ మాస్టర్ అవకాశాల పేరుతో తనను బెదిరించి పలుమార్లు అత్యాచారం చేశారని ఓ యువతి గతనెల 15న నార్సింగ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. అతడితోపాటు జానీ మాస్టర్ భార్య కూడా తనను వేధించిందని ఫిర్యాదులో పేర్కొంది. దీంతో జానీ మాస్టర్ ను అరెస్ట్ చేసిన పోలీసులు జైలుకు తరలించారు. గత రెండు వారాలుగా చంచల్‌గూడ జైల్లో ఉన్నాడు జానీమాస్టర్... బాధితురాలి వాంగ్మూలం ప్రకారం మైనర్ గా ఉన్నప్పటి నుంచే అంటే 2019 నుంచే తనపై లైంగిక దాడి జరిగిందని సదరు యువతి తెలిపింది. దీంతో అతడిపై పోక్సో కేసు నమోదు చేశారు పోలీసులు. ఈ కేసులో ఆయనకు తాజాగా బెయిల్ లభించింది. అక్టోబర్ 25న జానీ మాస్టర్ చంచల్ గూడా జైలు నుంచి విడుదల కానున్నారని సమాచారం. ఇదివరకే జానీ మాస్టర్ కు మధ్యంతర బెయిల్ ఇచ్చింది హైకోర్టు.

## అమరావతికి కొత్త రైల్వేలైన్.. ప్రధానికి కృతజ్ఞతలు తెలిపిన చంద్రబాబు, పవన్

**అమరావతికి రైల్వేలైన్ మంజూరు చేసిన ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు.**

**అమరావతి:** అమరావతికి రైల్వేలైన్ మంజూరు చేసిన ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు. అశ్వినీ వైష్ణవ్ నిర్వహించిన మీడియా సమావేశంలో చంద్రబాబు, పవన్





కల్యాణ్, కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, ఏపీ భాజపా అధ్యక్షురాలు పురంధేశ్వరి వర్చువల్‌గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. కొత్త రైల్వేలైన్ ఏర్పాటుతో అమరావతి దేశంలోని ఇతర ప్రాంతాలతో అనుసంధానం కానుందన్నారు. విశాఖ రైల్వే జోన్ అంశం దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. భూసేకరణ సహా ఇతర అంశాల్లో రాష్ట్ర సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు చరిత్రాత్మక రోజు అని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు అభివర్ణించారు. ఎన్డీయే ప్రభుత్వంపై ప్రజలకు పూర్తి నమ్మకం ఉందన్నారు. రాజధాని నుంచి ఏ ప్రాంతానికైనా అనుసంధానం చాలా కీలకమన్నారు. పది రోజుల స్వల్ప వ్యవధిలోనే కొత్త రైల్వే లైన్ ప్రతిపాదనలు కేబినెట్ ముందుకు తెచ్చారని చెప్పారు. మల్టీ మోడల్ లాజిస్టిక్ హబ్‌గా పరిటాల మారనుందని కేంద్ర రైల్వేశాఖమంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. పరిటాల వద్ద మల్టీ మోడల్ కార్గో టెర్మినల్ వస్తుందని వెల్లడించారు. ఏపీలో 73 రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. అమరావతికి 57 కి.మీ.ల మేర కొత్త రైల్వే లైన్ ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపినట్టు రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. రూ.?2,245 కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టుకు పచ్చజెండా ఊపింది. హైదరాబాద్, కోల్‌కతా, చెన్నై సహా దేశంలోని ప్రధాన మెట్రో నగరాలతో రాజధాని అమరావతిని కలుపుతూ కొత్త రైల్వే ప్రాజెక్టు చేపట్టనున్నట్టు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఈ ప్రాజెక్టులో భాగంగా కృష్ణా నదిపై 3.2 కి.మీ పొడవైన వంతెన నిర్మాణం చేపట్టనున్నారు.

## ఏపీపీఎస్సీ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన అనురాధ

**(మొదటిపేజి తరువాయి)** చైర్ పర్సన్ సమీక్షించారు. గ్రూప్ 1, గ్రూప్ 2 సహా నిర్వహించాల్సిన పలు నియామక పరీక్షలు, ఇంటర్వ్యూలపై ఆరాతీశారు. పలు ఉద్యోగాల భర్తీ కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చిన ప్రతిపాదనలు, కొత్తగా నోటిఫికేషన్లు, ఇవ్వాల్సిన ఉద్యోగాల గురించి ప్రాథమికంగా చర్చించారు. వీటిపై వీలైనంత త్వరగా కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు ఆమె తెలిపారు.

## 'ఐరాసలో సంస్కరణలు తక్షణ అవసరం'

**- బ్రిక్స్ వేదికగా జైశంకర్ ఉద్ఘాటన**

**సమానమైన ప్రపంచ క్రమాన్ని సృష్టించేందుకు అంతర్జాతీయ సంస్థల్లో సంస్కరణలు తక్షణ అవసరమని భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఉద్ఘాటించారు.**




ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం కల్పించాల్సిన అవసరం ఉందని భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ పేర్కొన్నారు. మరింత సమానమైన ప్రపంచ క్రమాన్ని సృష్టించేందుకు అంతర్జాతీయ అత్యున్నత సంస్థల్లో సంస్కరణలు తక్షణ అవసరమని ఉద్ఘాటించారు. రష్యాలోని కజన్‌లో జరుగుతోన్న 16వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు ముగింపు రోజున ప్రసంగించిన ఆయన.. ప్రపంచ క్రమం రూపాంతరం చెందుతున్న తీరుకు బ్రిక్స్ ఓ ఉదాహరణ అన్నారు. "ప్రపంచక్రమం ఎంత తీవ్రంగా రూపాంతరం చెందుతుందో బ్రిక్స్ తెలియజేస్తుంది. ఇదే సమయంలో గతంలోని అనేక అసమానతలు కూడా కొనసాగుతున్నాయి. వాస్తవానికి, కొత్త రూపాలను, గుణాలను ఆయా దేశాలు స్వీకరించాయి. అభివృద్ధి వనరులు, ఆధునిక సాంకేతికతలను అందిపుచ్చుకోవడాన్ని మనం చూడవచ్చు. ప్రపంచీకరణ ప్రయోజనాలు అసమానంగా ఉన్న విషయాన్ని గుర్తించాలి" అని ఎస్ జైశంకర్ పేర్కొన్నారు. కొవిడ్ మహమ్మారి, అనేక సంక్షోభాలు గ్లోబల్ సౌత్‌పై మరింత భారం మోపాయన్న ఆయన.. ఆరోగ్యం, ఆహారం, ఇంధన భద్రతకు సంబంధించిన ఆందోళనలు తీవ్రంగా ఉన్నాయన్నారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను గుర్తించడంలో ప్రపంచం గణనీయంగా వెనకబడిపోయే ప్రమాదం ఉందని ఎస్ జైశంకర్ ఆందోళన వ్యక్తం చేశారు. సమానమైన ప్రపంచ క్రమాన్ని సృష్టించడం కోసం తీసుకోవాల్సిన చర్యలను సూచించిన ఆయన.. అత్యున్నత సంస్థల యంత్రాంగాలను సంస్కరించాలన్నారు. ప్రత్యేకంగా ఐరాస భద్రతా మండలిలోని శాశ్వత, తాత్కాలిక విభాగాల్లో తక్షణ సంస్కరణలు అవసరమని బ్రిక్స్ వేదికగా ఉద్ఘాటించారు.

## ఒక్కరోజే 70కి పైగా విమానాలకు బాంబు బెదిరింపులు..

దేశీయ సంస్థల విమానాలకు వరుసగా బాంబు బెదిరింపులు రావడం కలకలం రేపుతోంది. ఒకవైపు కేంద్రం హెచ్చరికలు చేస్తున్నప్పటికీ.. తాజాగా పదుల సంఖ్యలో విమానాలకు ఈ నకిలీ బెదిరింపులు రావడం ఆందోళన రేకెత్తిస్తోంది. గురువారం ఒక్కరోజే 70కిపైగా విమానాలకు ఈ పరిస్థితి ఎదురైనట్లు సమాచారం. వాటిలో ఎయిరిండియా, విస్తారా, ఇండిగో, ఆకాశ ఎయిర్ విమానాలున్నాయి. మొత్తంగా 11 రోజుల వ్యవధిలో 250 ఫ్లైట్లకు ఈ బెదిరింపులు వచ్చాయి. ఆకాశ ఎయిర్ ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ.. అక్టోబర్ 24న తమ సంస్థకు చెందిన కొన్ని విమానాలకు భద్రతాపరమైన అలర్ట్స్ వచ్చినట్లు తెలిపారు. "మా అత్యవసర ప్రతిస్పందన బృందాలు వాటిని పరిశీలిస్తున్నాయి. భద్రత, నియంత్రణ సంస్థల అధికారులతో టచ్‌లో ఉన్నాం. భద్రతాపరమైన నియమావళిని పాటిస్తున్నాం" అని తెలిపారు. ఇండిగో సంస్థ సైతం ఇదే స్పందనను తెలిపింది. వరుసగా జరుగుతున్న ఘటనల నేపథ్యంలో ఇటీవల పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ.. విమానయాన భద్రతే ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యమన్నారు. బెదిరింపులకు పాల్పడేవారిని నోఫ్లై జాబితాలో చేర్చేలా చట్టాలను సవరిస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటి వరకు వచ్చిన బెదిరింపులు మొత్తం ఉత్తుత్తి బెదిరింపులేనని తేలిందన్నారు. బెదిరింపు కాల్స్, సోషల్ మీడియా పోస్టులకు పాల్పడేవారికి జీవిత ఖైదు విధించేలా చట్టపరమైన మార్పులు తెచ్చేందుకు యత్నిస్తున్నామన్నారు. విమానంలో బోర్డింగ్ అయ్యాక బెదిరింపులకు పాల్పడేవారికి ఇటువంటి శిక్ష విధించేలా ఇప్పటికే చట్టంలో సెక్షన్లు ఉన్నాయి. కానీ, ఇతర ప్రాంతాల్లో ఉంటూ బెదిరింపులకు పాల్పడేవారికి కూడా వీటిని వర్తింపజేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

# అల్లకల్లోలం..!!

పునరావాస కేంద్రాలకు తరలించారు. భద్రక్, బాలాసోర్, జాజ్‌పూర్, కటక్, ఖుర్దా, జగత్‌సింగ్‌పూర్, కేంద్రపాడ, పూరి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో వర్షం ఉదయం నుంచి ఎడతెరిపిలేకుండా కురుస్తోంది. బలమైన గాలులకు బాలాసోర్, పూరిలోని కొన్ని ప్రాంతాల్లో చెట్లు విరిగి రోడ్లపై పడిపోయాయని తెలిపారు అధికారులు. పూరీ ఆలయంలో దర్శనాలను రద్దు చేశారు అధికారులు. ఆలయంపై తుఫాన్ ఎఫెక్ట్ పడకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పశ్చిమ బెంగాల్‌పైనా దానా ప్రభావం పడింది. కోల్‌కతాలో సముద్రం అల్లకల్లోలంగా మారింది. కోల్‌కతా నగరంతో పాటు దక్షిణాది జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఉత్తర, దక్షిణ 24 పరగణాలు, పుర్బా, పశ్చిమ్ మెదినీపూర్, ఝార్‌గ్రామ్, కోల్‌కతా, హౌరా, హుగ్లీ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని %×వీణ% హెచ్చరించింది.



మత్స్యకార కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు అధికారులు. జార?ండ్‌లోని పశ్చిమ సింగ్‌భూమ్, తూర్పు సింగ్‌భూమ్ జిల్లాల్లోనూ భారీవర్షాలు పడే అవకాశం ఉంది.

**ఏపీలో కూడా భారీ వర్షాలు..** ఏపీపై దానా తుఫాన్ స్వల్ప ప్రభావం చూపుతుందని విశాఖ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉత్తరకోస్తాలో ఉరుములతో కూడిన జల్లులు, భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. దానా తుఫాన్ తీవ్ర రూపం దాల్చిన నేపథ్యంలో ప్రధాన పోర్టుల్లో మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు అధికారులు. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరించారు. దానా తుఫాన్ ప్రభావం ఏపీలోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలపై పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. తీర ప్రాంతం వెంబడి భారీ ఈదురుగాలులు వీస్తాయని వెల్లడించింది. తుఫాన్ ప్రభావంతో కోల్‌కతా, భువనేశ్వర్ విమానాశ్రయాల్లో 15 గంటల పాటు సేవలను నిలిపివేశారు. మరోవైపు 200లకు పైగా రైళ్లను రద్దు చేశారు అధికారులు.

# అందులోకి వెళ్తే...! జీవితం గోల్ మాల్..!

**(మొదటిపేజి తరువాయి)** అంటగడుతున్నా రు. ఈ షాపింగ్ మాల్ కు సంబంధించి వివిధ బ్రాంచిల్లో మిగిలిపోయిన.. నాణ్యతలేని వస్త్రాలను ఏజెన్సీ ప్రాంత ప్రజలకు, వినియోగదారులకు అంటగ డుతూ నిలువు దోపిడీకి పాల్పడుతు న్నారు. కార్పొరేట్ వస్త్ర మాల్ లో బ్రాడెడ్, నాణ్యమైన వస్త్రాలు, ఏజెన్సీ ప్రాంత పేదలకు, సామాన్య ప్రజలు, అందరూ మెచ్చే వస్త్రాలు అంటూ 'చేరే య్ మణుగూరు వచ్చేయ్ జోరుదార్.!' అనే నినాదంతో గొప్పలు చెప్పుకుంటూ ఆకర్షిస్తు న్నాయి. ఇలాంటి మభ్యపెట్టే యాడ్స్ చూసి అందులోకి వెళ్తే.! 'జీవి' తం గోల్ మాల్ అవ్వడం ఖాయమని కొంతమంది వినియో గదారులు, స్థానిక చిరు వ్యాపారులు బాహాటంగానే చెప్పు కనే చెపుతున్నారు.




**నిలువునా దోచేస్తున్నారు:–** వస్త్రవ్యాపారం మాటున వ్యాపారులు నాణ్యతలేని నాసిరకం వస్త్రాలను అంటగట్టి వినియోగదారులను నిలువునా దోచుకుంటున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం, సమితిసింగారం గ్రామపంచాయితీలోని అశోక్ నగర్ లో కార్పొరేట్ షాపింగ్ మాల్ నిర్వాహకులు వస్త్రవ్యాపారం ముసుగులో నాణ్యతలేని వస్త్రాలను వినియోగదారులకు అంటగడుతున్నారు. ఈ కార్పొరేట్ షాపింగ్ మాల్ నిర్వాహకులకు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో గల బ్రాంచ్ ల్లో మిగిలి పోయిన వస్త్రాలను ఇక్కడ బ్రాంచ్ లకు తరలించి వినియోగదారులకు విక్రయిస్తున్నారు. బ్రాండెడ్ పేరుతో విక్రయించే వస్త్రాల్లోనూ షాపింగ్ మాల్ నిర్వాహకులు మాయాజాలం ప్రదర్శిస్తున్నారు.

**ఊరూ పేరూ లెనివే బ్రాండెడ్:–** ఊరూ పేరూలేని వస్త్రాలను తెచ్చి బ్రాండెడ్ పేరుతో వినియోగదారులకు విక్రయిస్తున్నారు. బ్రాండెడ్ పేరుతో విక్రయించే వస్త్రాలపై మాల్



నిర్వాహకులు వివిధ బ్రాండ్ల పేర్లతో స్టిక్కర్లు అంటించి ధరలకు సంబంధించిన స్టిక్కర్లను కూడా వాటికి అంటిస్తున్నారు. ఈ షాపింగ్ మాల్ ప్రారంభించి 17 రోజులు కావస్తున్నా నాణ్యత లేని వస్త్రాలను వినియోగదారులకు అంటగట్టి అడ్డగోలు దోపిడీకి పాల్పడుతున్నారు. షాపింగ్ మాల్ నిర్వాహకుల అక్రమాలకు అరికట్టాల్సిన సంబంధిత అధికారులు నిర్వాహకులు ఇచ్చే ముడుపులకు కక్కుర్తిపడి అక్కడ జరిగే అక్రమాలను అరికట్ట లేకపోతున్నారు. దీంతో ఈ షాపింగ్ మాల్ లో నాణ్యత లేని వస్త్రాలను కొనుగోలు చేస్తున్న కొనుగోలుదారులు ఆర్థికంగా నష్టపోతున్నారు.

**డిస్కౌంట్ల ముసుగులో అక్రమాలు:–** డిస్కౌంట్ల మసుగులో వస్త్ర వ్యాపారులు భారీ అక్రమాలకు పాల్పడుతున్నారు. అసలే నాణ్యత లేని వస్త్రాలను విక్రయిస్తున్న వ్యాపారులు



డిస్కౌంట్ల పేరుతో వినియోగదారులను మోసగిస్తున్నారు. ఒక్క చీర కొంటే మరో చీర ఉచితమని.. ఒక్కప్యాంట్ కొంటే మరో ప్యాంట్ ఉచితమని.. రెండు షర్టులు కొంటే మరో రెండు ఫ్రీ అంటూ.. నాసిరకం వస్త్రాలను అంటగట్టి నిలువునా ముంచేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం డిస్కౌంట్లు పెట్టి వినియోగదారులను మోసగించ కూడదనే నిబంధనలు ఉన్నాయి. షాపింగ్ మాల్లో విక్రయించే వస్త్రాలపై సొంతంగా స్టిక్కర్లు ఏర్పాటు చేయడం, వాటిపై ధరలు ముద్రించడం డిస్కౌంట్ల ప్రకటనలు ప్రచురించడం చట్టవిరుద్ధమే. అయినప్పటికీ వ్యాపారుల అక్రమాలను అరికట్టే వారు లేకపోవడంతో తమ ఇష్టానుసారంగా వస్త్ర వ్యాపారులు అక్రమాలకు బరితెగిస్తున్నారు. నాణ్యతలేని వస్త్రాలు కొనుగోలు చేసిన వినియోగదారులకు రెండు, మూడు నెలల్లోపే ఆయావస్త్రాల రంగులు వెలిసిపోవడం, చిరిగిపోవడం, దారాలు ఊడిపోవడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. దసరా పండుగ సందర్భంగా ఎంతోమంది వినియోగదారులు ఈ షాపింగ్ మాల్లో వస్త్రాలు కొనుగోలు చేసి మోసపోయిన వారు కోకొల్లలుగా ఉన్నారు. ఏజెన్సీ ప్రాంత ప్రజలు మండల కేంద్రంలో ఏదో అతిపెద్ద భారీ షాపింగ్ మాల్ వచ్చిందని సంతోషపడ్డ వినియోగదారులకు నాణ్యత లేని వస్త్రాలు అంటగడుతుండటంతో ఈషాపింగ్ మాల్ పై వినియోగదారులు పెట్టుకున్న ఆశలన్నీ అడియాశలయ్యాయి.

**ప్యాకేజ్డ్ కమోడీటీస్ చట్టానికి తూట్లు:–** ప్యాకేజ్డ్ కమోడీటీస్ చట్టానికి తూట్లు పొడుస్తున్న వ్యాపారి వస్త్ర వ్యాపారులు వస్త్రాల విక్రయాల విషయంలో ప్రభుత్వం రూపొందించిన చట్టాలను ఉల్లంఘిస్తున్నారు. తూనికలు కొలతల శాఖ ప్యాకేజ్డ్ కమోడీటీస్ చట్టం 2011లోని 6(1), 6(2), 6(1)ఏ,6(1)ఇ, 6(1)డి ప్రకారం వస్త్ర వ్యాపారం నిర్వహించాలని చట్టాన్ని రూపొందించారు. దీని ప్రకారం ప్రతి ప్యాకేజీ పైన దుస్తుల సైజ్, ఉత్పత్తి దారుడి పూర్తి వివరాలు, నిర్ణయించిన ధర, వస్త్రాలను ఎప్పుడు తయారు చేశారనే వివరాలను పొందుపర్చాలి. అదే విధంగా వినియోగదారుల సహాయకేంద్రం (టోల్ ఫ్రీ నంబర్) వంటి వివరాలను తప్పనిసరిగా ఉండాలి. వీటిలో ఏది ముద్రించకపోయినా ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించినట్లే, దుకాణదారుడు నిర్ణయించిన ధరల స్టిక్కర్లను అతికించేందుకు ఎటువంటి అనుమతులు లేవు. దీనితో ప్రభుత్వానికి వచ్చే ఆదాయం భారీగా గండిపడుతుంది. కాని మణుగూరు మండలంలోని కార్పొరేట్ షాపింగ్ మాల్ లో ప్యాకేజ్డ్ కమోడీటీస్ చట్టానికి విరుద్ధంగా షాపింగ్ మాల్ నిర్వాహకుడు తమ వ్యాపారాన్ని కొనసాగిస్తూ వినియోగదారులను నిలువునా మోసగిస్తున్నారు. ఈషాపింగ్ మాల్లో జరిగే వస్త్ర విక్రయాలలో జరిగే అక్రమాలపై సంబంధిత అధికారులు దృష్టిసారించి అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని ప్రజా సంఘాలు, గిరిజన సంఘాల నేతలు, ఏజెన్సీ ప్రాంతానికి చెందిన వినియోగదారులు కోరుతున్నారు.

### ఎటువంటి అనుమతి లేకుండా యదేచ్ఛగా

# మట్టి తోలకాలు...!

**మహబూబాబాద్ అక్టోబర్ 24 సూర్య న్యూస్:** బయ్యారం మండలంలో గత కొన్ని రోజులుగా ఎటువంటి మట్టి అనుమతి లేకుండా జేసిబి లతో ట్రిప్పర్ లారీలకు మట్టి



తొలుతు కొంత మంది క్యాష్ చేసుకుంటున్నారు. మట్టి తోల కాలు నిర్వహించాలంటే పట్టా భూమి యజమాని ద్వారా మట్టి అనుమతులు ,స్థానిక రెవిన్యూ ,మైనింగ్ అధికారుల అనుమతి పొంది తోలకాలు నిర్వహించాలి. ఏ శాఖ అదికారుల అనుమతి లేకుండా మండల కేంద్రంలోని చర్లపల్లి పంచాయతీ పరిదిలో రామచంద్రాపురం ,ప్రధాన రహదారి పక్కనే రైతు పట్టా భూమి లో ట్రిప్పర్ మట్టి లోడ్ మూడు నుండి నాలుగు వేల రూపాయల కు ఇంటి నిర్మాణ ,రియల్ ఎస్టేట్ భూముల కు మట్టి తరలిస్థూ క్యాష్ చేసుకుంటున్నారు.దీనిపై తహశీల్దార్ బి.విజయ ను వివరణ కోరగా మండలంలో మట్టి తొలకాలకు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని,మైనింగ్ శాఖ అధికారుల ద్వారా అనుమతులు తీసుకోవాలని బదులిచ్చారు.

## ఘనంగా ముగిసిన జిల్లా ఖోఖో శిక్షణలు

**కాకినాడ బ్యూరో సామర్లకోట అక్టోబర్ 24 సూర్య న్యూస్** సామర్లకోట ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్లో గత మూడు రోజులుగా జరుగుతున్న జిల్లా ఖోఖో టీమ్



శిక్షణ తరగతులు బుధవారం ఘనంగా ముగిసాయి. రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు జిల్లా ఖోఖో కార్యదర్శి పట్టాభి, సామర్లకోట మున్సిపల్ వైస్ చైర్మన్ ఊభా జాన్ మోజెస్, క్రీడాకారులు ఊభా జాన్ కెనాడి స్థానిక కౌన్సిలర్ పాలిక కుసుమ చంటిబాబుల ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీ గురువారం నుంచి జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఖోఖో క్రీడాకారులను ఎంపిక చేసి గత మూడు రోజులుగా శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర పోటీలకు ఎంపికైన 18 మంది క్రీడలకు కార్యదర్శి పట్టాభి ఆధ్వర్యంలో క్రీడా దుస్తులను అందజేసారు. కాగా వీరంతా గురువారం కాణిపాకంలో జరిగే రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొంటున్నట్టు ఆయన చెప్పారు. కాగా రాష్ట్రస్థాయి పోటీలకు వెళుతున్న క్రీడాకారులను అతిధులు అభినందించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, కోచ్ లు పాల్గొన్నారు.

### పట్టబద్రుల ఎమ్మెల్సీగా రాజశేఖరంను

# గెలిపించుకోవాలి

**కాకినాడ బ్యూరో అక్టోబర్ 24సూర్య న్యూస్** ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ అభ్యర్థిగా తమ కూటమి పార్టీలు మద్దతు ఇస్తున్న సీనియర్







టీడీపీ నాయకులు పేరాబత్తుల రాజశేఖరంను గెలిపించుకోవాలని ఎన్డీఏ కూటమి కోరింది. గురువారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్డీఏ కూటమి ఎమ్మెల్సీ ఎన్నికపై ఆ పార్టీల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పట్టబద్రుల నియోజ వర్గం తరఫున పోటీ చేస్తున్న రాజశేఖరంను గెలిపించుకోవాలని కూటమి నేతలు చెప్పారు. నవంబర్ ఆరో తేదీ లోగా ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. అభ్యర్థి రాజశేఖరం సభకు పరిచయం చేసుకున్నారు.ఈ సమావేశంలో కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు), పౌరసరఫరాల సంస్థ చైర్మన్ తోట సుధీర్, సూపర్ బజార్ చైర్మన్ నర్సింగ్ ఆదినారాయణ కూటమి నాయకులు సీ రామ్ కుమార్, మల్లిపూడి వీరు, పెంకే శ్రీనివాస్ బాబా, ఒమ్మి బాలాజీ, తుమ్మల రమేష్, జహీరుద్దీన్ జిలాని, గుత్తుల రమణ, సంగాని నాగేశ్వరరావు, పసుపులేటి వెంకటేశ్వరరావు, ముగ్గళ్ల బాబూరావు, చిందాన సూరిబాబు, నమ్మి సత్య వేణి, పిల్లారిశెట్టి రాజేశ్వరి, సుంకర తిరుమల కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కర్షకులకు నేను తోడు ఉంటా..

### నష్టపోయిన ప్రతీ రైతుకు నష్ట పరిహారం చెల్లిస్తాం:ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ టౌన్ అక్టోబర్ 24సూర్య న్యూస్ :** మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని వేములపల్లి, మాడుగులపల్లి మండలాల్లో అకాల వర్షాల కారణంగా పంట నష్టం జరిగిన





పంట పొలాలని అధి కారులతో కలసి మిర్యా లగూడ శాసన సభ్యు లు బత్తుల లక్ష్మారెడ్డి సందర్శించారు. రైతు లతో కలసి నష్టపోయి న పంటలను పరిశీ లించారు.జిల్లా కలెక్టర్ కి వీడియో కాల్ ద్వారా జరిగిన పంట నష్టాన్ని చూపించి నష్టపోయిన ప్రతీ రైతుకు న్యాయం జరిగే విధంగా వారికి తగిన నష్టపరిహారం చెల్లించా లని కోరారు. అనం తరం రైతులతో మాట్లాడుతూ రైతులు ఎవ్వరూ అధైర్య పడకండి నష్టం జరిగిన ప్రతీ రైతుకి మేము అండగా ఉండి తగిన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటాము. రైతులు కష్టాల్లో ఉన్నారు అంటే ఎక్కడిదాకా నైనా వెళ్ళడానికి మేము సిద్ధంగా ఉన్నాము అని రైతులకు ధైర్యం ఇచ్చారు.అలాగే నష్టపోయిన ప్రతీ ఒక్క రైతు వివరాలు సేకరించి ఉన్నత అధికారులకు తెలియజేయాలని వారితో పాటు వచ్చిన అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బి ఎల్ ఆర్ బ్రదర్స్,తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఫుట్ పాత్‌పై...

# ఆక్రమణలు తొలగింపు

### ఆక్రమణలు తొలగింపుకు ప్రత్యేక సిబ్బంది...పట్టణంలో అన్ని ప్రాంతాల్లో ఆక్రమణలు తొలగింపుకు ప్రణాళిక

**నంద్యాల టౌన్ అక్టోబర్ 23సూర్య న్యూస్** పట్టణం లోని ఫుట్ పాత్ పై ఆక్రమణలు తొలగింపు ముమ్మరం చేశారు.ట్రాఫిక్ పోలీసులు,టౌన్ ప్లానింగ్ అధికారులు సంయుక్తంగా ఆక్రమణలు తొలగిస్తున్నారు.కోట్లాది రూపాయలు ఖర్చుచేసి ఫుట్ పాత్ లు ఏర్పాటు చేశారు.కొందరు చిరు వ్యాపారస్తులు ఫుట్ పాత్ లు ఆక్రమించి వ్యాపారం చేయడంతో ప్రజలకు,ట్రాఫిక్ కు ఇబ్బందిగా మారింది.ఈ నేపథ్యంలోనే గాంధీ చౌక్ నుంచి ఆక్రమణలు తొలగిస్తున్నారు.ఈ రోజు ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఫుట్ పాత్ పై ఆక్రమణలు తొలగించారు.ఆక్రమణలు తొలగించడానికి మున్సిపల్ అధికారులు ప్రత్యేక సిబ్బందిని 8 మందిని ఏర్పాటుచేశారు. టౌన్ ప్లానింగ్ విభాగంలోని ఈశ్వరయ్య ఆధ్వర్యంలో ప్రతేక బృందం ఆక్రమణలుతొలగిస్తున్నారు.ఫుట్ పాత్ పై వ్యాపారాలు చేస్తున్నవారికి ముందస్తుగా నోటీసులు జారీ చేస్తూ ఆక్రమణలు తొలగిస్తున్నారు.రెండు రోజుల్లో శ్రీనిధి



హోటల్ సమీపంలో ఇరుపక్కలా ఆక్రమణలు తొలగిస్తామని చెప్పుకొస్తున్నారు.అలాగే మున్సిపల్ కార్యాలయం నుంచి బొమ్మలసత్రం ఫ్లై ఓవర్ బ్రిడ్జి వరకు ఇరువైపులా ఆక్రమణలు వారం లోపు తొలగించడానికి ప్రణాళికలు సిద్ధం




చేస్తున్నారు.పట్టణంలో ఆక్రమణలు తొలగిస్తుందడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### హోరాహోరీగా నర్సింగ్...

# అసోసియేషన్ జిల్లా ఎన్నికలు

**కాకినాడ బ్యూరో అక్టోబర్ 24 సూర్య న్యూస్** అధ్యక్ష, కార్యదర్శి గా బురిగా విజయ లక్ష్మి, బోడే రాణిని అభినందించిన ఎపి ఎన్ జి ఒ సంఘ నాయకులు ఉమ్మడి తూర్పు గోదావరి



జిల్లా ఆంధ్ర ప్రదేశ్ నర్సింగ్ అసోసియేషన్ జిల్లా ఎన్నికలు హోరాహోరిగా జరిగాయి. కాకినాడ ప్రభుత్వ గవర్నమెంట్ ఆసుపత్రిలో జరిగిన ఎన్నికలలో జిల్లా అధ్యక్షురాలుగా బురిగా విజయ లక్ష్మి ,ఉపాధ్యక్షురాలుగా బోడే రాణి, జిల్లా కార్యదర్శిగా గట్టు ప్రమోద, జిల్లా కోశాధికారిగా కాకి వెంకట పరమేశ్వరి విజయం సాధించారు. ఐదు కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా మిగిలిన పదవులకు ఎన్నికలు నిర్వహించారు.ఈ ఎన్నికల్లో విజయం సాధించిన వారిని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ఏ.పి.ఎన్.జి.జి.ఓ. సంఘం అధ్యక్షులు గుద్దటి రామామోహన రావు, జిల్లా కార్యదర్శి పి.వెంకట కృష్ణ కార్య దర్శి ,రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసు, ఉపాధ్యక్షులు పాలపర్తి మూర్తి బాబు, సరేళ్ళ చంద్రరరావు, కాకినాడ యూనిట్ అధ్యక్షులు ఎ.సత్తిరాజు శుభాకాంక్షలు తెలిపారు.

### ఘనంగా సువర్ణ భారతి కళాశాలలో

# ఎస్‌ఫ్‌ఐ సభ్యత్వ నమోదు



**హిందూపురంఅక్టోబర్ 24సూర్య న్యూస్** పట్టణంలోని సువర్ణ భారతి జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో గురు వారం ఘనంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సంద ర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబావలి మాట్లాడుతూ భవిష్యత్ లో విద్యార్థుణి విద్యార్థులు ఎదురుకొనే సమస్య ల పై రాజి లేని పోరాటం చేసి వారి సమస్యల పరిస్కారం చేస్తాము అన్నారు.ఈ కార్యక్రమం లో సువర్ణ భారతి కళాశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### భారీ వర్షంకి రోడ్డు కు అడ్డంగా...

# పడిపోయిన చెట్టును తొలగించిన కౌన్సిలర్

**హిందూపురం అక్టోబర్ 24సూర్య న్యూస్** హిందూపురం మున్సిపాలిటీ పరిధిలో 11వ వార్డు మోడల్ కాలనీ నందు ఇటీవల కురిసిన వర్షాలకు ఒక చెట్టు కూలి పోయి రోడ్డుకి



అడ్డంగా పడిపోవడం జరిగినది గురువారం వార్డు కౌన్సిలర్ అంజలి రమేష్ రెడ్డి వెంటనే స్పందించి, సంబం ధిత అధికారులతో మాట్లాడి రాకపోకలకు అడ్డంగా కిందపడిన చెట్టుని తొలగించడం జరిగినది. యువమోర్చా జిల్లా అధ్యక్షులు రవితేజారెడ్డి దగ్గర ఉండి సమస్యను పరిష్కరించడం జరిగినది అనంతరం వార్డులో వీధి దీపాలను రిపేర్ చేయించడం జరిగినది.ఈ సందర్భంగా 11వ వార్డు ప్రజల తరఫున మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ కు సిబ్బందికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సెక్రటరీ శిల్ప,మున్సిపల్ సిబ్బంది, గిరీష్, ముని,శ్రీనివాసులు,నాగరాజ్, కేశవ,వినయ్,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

### త్వరలో స్ట్రోమ్ వాటర్ డ్రైనేజీ సమస్యకు

# శాశ్వత పరిష్కారం

**గురునానక్ కాలనీలో గురుద్వార్ రోడ్డు శంకుస్థాపన**

**రాష్టంలో పరుగులు పెడుతున్న అభివృద్ధి సంక్షేమం :ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)**

**విజయవాడ అక్టోబర్ 24 సూర్య న్యూస్ :** గత ప్రభుత్వం విజయవాడ కాలనీల్లోని రోడ్లను పట్టించుకోలేదు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్





ఆధ్వర్యంలో విజయవాడ లో స్ట్రోమ్ వాటర్ డ్రైనేజీ సమస్యకి శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) తెలిపారు.తూర్పు నియోజక వర్గం 4వ డివిజన్ గురునానక్ కాలనీలోని గురుద్వార్ రోడ్డు నిర్మాణానికి గురువారం ఎంపి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ కొబ్బరికా యలు కొట్టి శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన కార్యక్రమం అనంతరం ఎంపీ కేశినేని శివ నాథ్ గురుద్వార్ ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ.సందర్భంగా ఎంపీ కేశినేని శివ నాథ్ మాట్లాడుతూ గురునానక్ కాలనీ వాసుల చిరకాల కల అయిన గురుద్వార్ రోడ్డుకి శంకుస్థాపన చేయటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో 4వ డివిజన్ కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు విఎంసి కమిషనర్ ధ్యాన చంద్ర తో మాట్లాడి ఈ రోడ్డు నిర్మాణానికి 40 లక్షలు మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు.2014-19 సమయంలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు గారి ఆధ్వర్యంలో తూర్పు నియోజకవర్గంలో పలు డబల్ రోడ్లు పడ్డాయన్నారు.అదేవిధంగా ఎమ్మెల్యే గద్దె, కార్పోరేటర్ జాస్తితో కలిసి తూర్పు నియోజకవర్గంలోని డ్రైనేజీ రోడ్ల సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. గత ప్రభుత్వంలో స్ట్రాంగ్ వాటర్ పనులు ఏమీ జరగలేదన్నారు. ఇటీవల మంత్రి నారాయణ కు స్ట్రాంగ్ వాటర్ సమస్య గురించి వివరించగా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించే విధంగా కృషి చేద్దామని త్వరలో ఎల్.అండ్ టి కంపెనీ రాబోతుందని చెప్పినట్లు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ గత ప్రభుత్వం స్ట్రోమ్ వాటర్ డ్రైనేజీ పనులు నిలిపివేయటం వల్ల చిన్న వర్షం పడిన రోడ్లన్నీ చెరువుల తలపిస్తున్నాయన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమం పనులన్నీ పరుగులు పెడుతున్నాయనీ తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు పాలనలో విజయవాడ నగరం ఉన్నతమైన నగరం గా తీర్చి దిద్దుతామన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జిల్లా పార్టీ వైస్ ప్రెసిడెంట్ చలసానిరమణ , గురునానక్ కాలనీ ప్రెసిడెంట్ హరి మహేందర్ సింగ్ సహాని , గురుద్వార్ సింగ్ సభ ప్రెసిడెంట్ కమల్జిత్ సింగ్ , రాజామణి,కిర్ పాల్ మోని ,హనీ ,కాంట్రాక్టర్ రాధాకృష్ణ,మన్మోహన్ సింగ్ ,కుల్దీప్ గౌర్ ,అరవిందర్ సింగ్ పింకీ లతోపాటు స్థానిక ఇండియా కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయినవి

# దొరికినచో అంద చేయగలరు

**హిందూపురం అక్టోబర్ 24సూర్య న్యూస్** హిందూపురం నియోజకవర్గం పరిధిలోని బీరేపల్లి గ్రామానికి చెందిన కె మారుతి కి సంబదించిన ఇంటిని 2018లో హిందూపురం సబ్ రిజిస్టర్ కార్యాలయం లో రిజిస్టర్ కాబడిన డాక్యుమెంట్ నెంబర్ 10128/2018కి సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్లు, 72 / 2002 సెకండ్ లింక్ డాక్యుమెంట్లు పోయినవి. సంబధిత డాక్యుమెంట్లు ఎవరికైనా దొరికినచో కే మారుతి సెల్ నంబర్7780249223కి ఫోన్ చేసి అందజేయగలరు.అంద చేసిన వారికీ తగిన పారితోషకం అందజేయడం జరుగుతుంది అని మారుతీ తెలిపారు.

# రాగోలపల్లిలో ఐక్యరాజ్య సమితి ఆవిర్భావ దినోత్సవం


**తాళ్ళపూడి అక్టోబర్ 24 సూర్య న్యూస్ :** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల రాగోలపల్లిలో ప్రపంచ శాంతి కొరకు ఏర్పడిన ఐక్యరాజ్య సమితి ఆవిర్భావ దినోత్సవం గురువారం నిర్వహించబడినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దున్నా దుర్గారావు తెలిపారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ఐక్యరాజ్య సమితి గురించి విద్యార్థులకు వివరించారు. మొదటి ప్రపంచయుద్ధం కారణంగా ఏర్పడిన అశాంతి, యుద్ధ భయం, యుద్ధ నివారణ కొరకు ఏర్పడిన నానా జాతి సమితి విఫలం కావడంతో రెండవ ప్రపంచ యుద్ధం కూడా జరిగి విపరీతమైన అశాంతి, యుద్ధ భయం ప్రపంచ ప్రజల్లో ఏర్పడిన కారణంగా ప్రపంచ దేశాల మధ్య సామరస్యం, శాంతి నెలకొల్పుటకు 1945 అక్టోబరు 24న శాన్ ఫ్రాన్సిస్కో నగరంలో 50 ప్రపంచ దేశాల ప్రతినిధులు సమావేశమై ఐక్యరాజ్యసమితిని ఏర్పాటు చేశారు దీనికి ప్రత్యేకమైన లోగో, జెండా, పోస్టాఫీసు, పోస్టల్ స్టాంపులు ఉన్నాయి అరబిక్, చైనీస్, ఇంగ్లీష్, ఫ్రెంచ్, రష్యన్, స్పానిష్ భాషలు అధికారిక భాషలు కాగా ఇంగ్లీష్, ఫ్రెంచ్ దైనందిన వ్యవహార బాషలు దీని అధిపతిని సెక్రటరీ జనరల్




అంటారు ప్రపంచంలోని స్వతంత్ర దేశాలన్నింటికీ దీనిలో స్తానముంది దీని ప్రధాన కార్యాలయం అమెరికాలోని న్యూయార్క్ లో ఉంది దీనికి 6 ప్రధానాంగాలు ఉన్నాయి వాటిలోని సాధారణ సభలో దీని సభ్యదేశాలన్నీ ఉంటాయి దీనికి గల భద్రతా సమితిలో 15 దేశాలు సభ్య దేశాలు వాటిలో ఐదింటికి మాత్రమే శాశ్వత సభ్యత్వం ఉంటుంది. చాలా కాలం నుండి మనదేశం భద్రతా సమితి సభ్యత్వం కొరకు కృషి చేస్తూ ఉన్నది దీనికి 6 ప్రధానాంగాలే కాకుండా 146 అనుబంధ సంస్థలున్నాయి ప్రపంచ దేశాల మధ్య స్నేహ సంబంధాల అభివృద్ధి, శాంతి నెలకొల్పడం ఐక్యరాజ్య సమితి ప్రధాన ఆశయం. ప్రస్తుతం ఐక్యరాజ్య సమితి సభ్యదేశాల సంఖ్య 193 అని చెప్పారు. విద్యార్థులు కూడా శాంతి అనే భావం అలవర్చుకోవాలన్నారు ప్రపంచంలో శాంతి నెలకొల్పుటకు చిన్ననాటినుండే కృషి చేయాల న్నారు.ఈ కార్యక్రమంలో ఆయా కుమారి, మ.భో.కార్మికురాలు వరలక్ష్మి, సీఆర్పీ మరియమ్మ ఉన్నారు.

## మహానంది దేవస్థానానికి...
# 2 ఎకరాల పొలం ఇల్లు విరాళం

**మహానంది అక్టోబర్ 24 సూర్య న్యూస్:** మహానంది దేవస్థానానికి గోపవరం గ్రామానికి చెందిన విశ్రాంత లెక్చరర్ డి.రాజు శకుంతల దంపతులు సుమారు రెండు కోట్ల పైగా



విలువ గల 2 ఎకరాల10 సెంట్ల పొలం, 5 సెంట్ల స్థలంలో ఇంటిని విరాళంగా గురువారం అందజేశారు. ముందుగా ఆలయ ఈవో నల్ల కాల్వ శ్రీనివాసరెడ్డి రెడ్డి, ఆలయ మర్యాదలతో వారికి స్వాగతం పలికారు.స్వామి అమ్మవాళ్ళను దర్శించుకుని, అభిషేకం కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం విరాళంగా అందజేసిన దాతలను, ఆలయ ఈవో శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి జ్ఞాపికను అందజేయగా, వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి, తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ మధు, ఆలయ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గాలికుంటూ వ్యాధి నివారణ కార్యక్రమం

**చర్ల అక్టోబర్24 సూర్య న్యూస్:** మండల కేంద్రంలో గాలికుంటు వ్యాధి నివారణ కార్యక్రమం అక్టోబర్ 15 నుంచి నవంబర్ 14 వరకు నిర్వహించనున్నట్లు వెటర్నరీ



డాక్టర్ సుధారాణి తెలిపారు. గాలికుంటు వ్యాధి పశువులలో వ్యాపిస్తే పశువులకు నోట్లో పుండ్లు అవడం, పశువులకు జ్వరం రావడం, నోట్లో నుంచి సొంగ కారడం, పశువులు సూడుతో ఉన్నప్పుడు గాలికుంటు వ్యాధి వస్తే సూడు ఈసకపోవడం వంటివి జరుగుతాయని ఇటువంటి వ్యాధులన్నీ పశువులకు ముందుగానే వ్యాపించకుండా ఉండటం కోసం ముందస్తు నివారణ చర్యల్లో భాగంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరుగుతుందని కావున మండలంలోని పాడి రైతులందరూ సద్వినియోగం చేసుకోగలరని వెటర్నరీ డాక్టర్. సుధారాణి తెలిపారు.ఈ కార్యక్రమంలో వి ఎల్ వో రమేష్, ఎల్ ఎస్ ఏ సురేష్, వి ఏ హరి కాంత్,చందు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతే....
# కూటమి ప్రభుత్వ లక్ష్యం

**మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి**

**మంత్రాలయం అక్టోబర్24 సూర్య న్యూస్** మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు సూపర్ సిక్స్ లో భాగంగా తొలిఅడుగు అని మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ



ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి పేర్కొన్నారు. మహిళా సాధికా రతలో భాగంగా ఉచిత గ్యాస్ సిలిండర్లు దీపావళి రోజున ప్రారంభిస్తామన్నారు. రాష్ట్రంలో అర్హత ఉన్న మహిళలకు మూడు గ్యాస్ కంపెనీల ద్వారా అందిస్తున్నామన్నారు. 24.10.24నుండి బుకింగ్స్ మొదలు చేసుకోవలని ఈ నెల 31 తేదీన డెలివరీ జరిగేలా చూడాలని సీఎం చంద్రబాబు నాయుదు వెల్లడించారు అని చెప్పారు.అలాగే 851 రూపాయలు రాయితిని రెండే రోజుల్లో ఖాతాల్లోకి జమ అయ్యేవిధంగా ఏర్పాటు చేస్తామన్నారు.వచ్చే సంవత్సరం నుంచి బ్లాక్ పీరియడ్ విధానం అమలు చేస్తామన్నారు. ఆగష్టు వరకూ ఒక సిలిండర్, నవంబర్ వరకూ ఒక సిలిండర్, జనవరి వరకూ ఒక సిలిండర్ అందిస్తామన్నారు. డెలివరీ అయిన 48 గంటల లోపే లబ్ధిదారుల అకౌంట్కే డబ్బులు వచ్చేస్తాయన్నారు.గ్రామ వార్డు సచివాలయాల్లో ఒక ఆఫీసు ఏర్పాటు చేసి ఎలాంటి సమస్యలున్నా పరిష్కరిస్తామని మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి పత్రిక ప్రకటన లో స్పష్టం చేశారు.

## భూ సమస్యల పరిష్కారం కోసమే
# గ్రామ సభలు

**గ్రామ సభలో వచ్చిన భూసమస్యలను పరిష్కరిస్తాం:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు అక్టోబర్ 24 సూర్య న్యూస్ :** రీ సర్వే జరిగిన గ్రామాల్లో భూ సమస్యలు పరిష్కరించడం కోసమే గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.గురువారం





గోనెగండ్ల మండలం కుర్నూరు గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గోనెగండ్ల మండలం కుర్నూరు గ్రామంలో రీ సర్వే ప్రక్రియ పూర్తయినప్పటికీ రీ సర్వే కి సంబంధించి కొన్ని సమస్యలు వచ్చాయని, అందువల్లనే కుర్నూరు గ్రామంలో గ్రామ సభ నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి సోమవారం భూ సమస్యలకు సంబంధించి జిల్లా కేంద్రానికి రాకుండా రీ సర్వే జరిగిన గ్రామాల్లోనే గ్రామ సభల్లో సబ్ కలెక్టర్, ఆర్డీఓ, తహసిల్దార్, సర్వేయర్ లాంటి అధికారులందరూ పాల్గొని ప్రజల నుండి భూ సమస్యలకు సంబంధించిన అర్జీలను స్వీకరిస్తున్నారని కలెక్టర్ తెలిపారు.. సమస్యలకు సంబంధించి అవసరమైతే ఫీల్డ్ కి వచ్చి సర్వే నిర్వహించి, సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటారన్నారు. భూములు సాగుచేసుకుంటున్న వారి వివరాలను అన్నీ జాగ్రత్తగా పరిశీలించి సమస్యలను పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. గ్రామ సభలో విస్తీర్ణంలో కొంతమందికి ఎక్కువ, కొంతమందికి తక్కువ రావడం, మరి కొంతమందికి జాయింట్ ఎల్పీఎం లు రావడం వంటి సమస్యలు వచ్చాయని, ఆ సమస్యలను అన్నింటినీ పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు.. గ్రామసభలో స్వీకరించిన దరఖాస్తులలో వీలైనన్ని దరఖాస్తులను ఈరోజే పరిష్కరించాలని, అవసరం అయితే సర్వేయర్లు అందరూ ఫీల్డ్ కి వెళ్లి వెరిఫై చేసి, సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రెవెన్యూ, సర్వే అధికారులను ఆదేశించారు.తొలుత కౌంటర్ లను పరిశీలిస్తూ కౌంటర్ లు అవసరం అనుకుంటే కౌంటర్ లను పెంచుకోవాలని, దరఖాస్తుల నమోదు వేగవంతంగా జరగాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.అనంతరం గ్రామ సర్పంచ్ తో మాట్లాడుతూ గ్రామంలో సమస్యలు ఏమైనా ఉన్నాయా అని కలెక్టర్ ఆరా తీశారు. సీసీ రోడ్లు మంజూరు చేయాలని సర్పంచ్ కోరగా, మంజూరు చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.కార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, సర్వే ఏడి మునికన్నన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్డీఏ మహాకూటమి గెలుపే లక్ష్యంగా పని చేయాలి

**ఎన్టీఆర్ బ్యూరో అక్టోబర్ 24 సూర్య న్యూస్** గ్రాడ్యుయేట్ (పట్టభద్రుల) ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీఏ మహాకూటమి గెలుపే లక్ష్యంగా పని చేయాలని పట్టభద్రులైన ప్రతి ఒక్కరి ఓటు నమోదు అయ్యేలా చూడాలని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు కూటమి నాయకులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు మైలవరం నియోజకవర్గంలో జరిగిన పట్టభద్రుల ఓటు నమోదు అవగాహన కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు గురువారం పాల్గొన్నారు విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడిలో ఏర్పాటు చేసిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటుహక్కు నమోదు సహాయ కేంద్రంలో శాసనసభ్యులు కృష్ణప్రసాదు పాల్గొని ఓటు హక్కు దరఖాస్తులను స్వీకరించారు ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ నవంబరు 6 వరకు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు కోసం దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. నవంబర్ 23న ఓటర్ల జాబితా ముసాయిదా ప్రకటన డిసెంబర్ 9 వరకు అభ్యంతరాలను స్వీకరిస్తారన్నారు. డిసెంబర్ 30న ఓటర్ల తుది జాబితా ప్రకటన ఉంటుందన్నారు. వచ్చే ఏడాది మార్చిలో ఎన్నికలు నిర్వహిస్తారని అన్నారు ఉమ్మడి కృష్ణా



గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికకు అర్హులైన గ్రాడ్యుయేట్స్ అందరూ మీ ఓటు నమోదు చేసుకోవాలని మైలవరం నియోజకవర్గ పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు ఓటు నమోదు చేసుకునే పట్టభద్రులు 2021 నవంబరు 1 లోపు డిగ్రీ/ గ్రాడ్యుయేషన్ పూర్తిచేసి ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ ఈ ఎన్నికలకు తప్పనిసరిగా నూతనంగా ఓటు నమోదుకోవాలన్నారు. పాత ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు చెల్లదన్నారు. ఫారం 18 సమర్పించాలని సూచించారు. తగు ధ్రువీకరణ పత్రాలు సమర్పించి తాజాగా ఓటు హక్కు పొందాలన్నారు. ఆన్ లైన్ లేదా ఆఫ్ లైన్ లలో ఎలాగైనా ఓటుహక్కు పొందవచ్చున్నారు ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల పట్టభద్రుల అభ్యర్థిగా ఎన్డీఏ మహాకూటమి బలపర్చిన అభ్యర్థి శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ (రాజా) పోటీ చేస్తున్నారని అందరూ ఆయన ఘన విజయానికి కృషి చేయాలన్నారు. ఎన్డీఏ మహాకూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వారిని దర్శించుకున్న
# ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు

**పామిడి అక్టోబర్ 24 సూర్య న్యూస్** గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం కుటుంబ సభ్యులు గురువారం, కర్ణాటకలో ఉన్నటువంటి






పవిత్రమైన దేవాలయం ఉడిపి శ్రీకృష్ణుని స్వామివారిని దర్శించు కున్నారు. అనంతరం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు పామిడి మండల ఇన్చార్జి ఈశ్వర్ నియోజకవర్గంలో ఉన్నటువంటి ప్రజలందరూ సుఖ సంతోషంగా ఉండి రైతులు వ్యాపారస్తులు అందరికీ వ్యాపారాలు మంచిగా జరగాలని స్వామివారిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో గుమ్మనూరు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## 4,10,000 రూపాయల చెక్కులను సీఎం చంద్రబాబు నాయుడుకి
# అందజేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల టౌన్ అక్టోబర్ 24 సూర్య న్యూస్** జిల్లాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ కి అందించిన



4,10,000 రూపాయల విలువగల చెక్కులను ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు కి అందజేయడం జరిగింది మంత్రి ఫరూక్ తెలియజేశారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ విజయవాడ వరద బాధితుల కోసం వారిని ఆదుకోవాలని పిలుపునివ్వడంతో నంద్యాల ప్రజలు ముందుకొచ్చి వారి వంతు ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో అందజేయడం జరిగిందని ఆ చెక్కులను విడతల వారీగా అందిస్తున్న దానిలో భాగంగా ఐదోవ విడతలో సీఎం చంద్రబాబు నాయుడు కి 4,10,000 రూపాయల విలువ గల చెక్కులను ఇవ్వడం జరిగిందని మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ తెలియజేశారు వరద బాధితులను ఆదుకోవడంలో ముందుకొచ్చిన వారందరికీ మంత్రి ఫరూక్ కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఇంకా ప్రజలు ముందుకు వచ్చి వరద బాధితులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు.

# దిగజారుడు వ్యాపారాలు..!

**పేదలపై చీప్ ట్రిక్స్ ప్లే..?**

**పార్వతీపురం అక్టోబర్ 24 సూర్య న్యూస్ :** పట్టణంలో కొంతమంది పెద్ద పెద్ద రెస్టారెంట్ మరియు హోటల్స్ యాజమాన్యం దిగజారుడు వ్యాపారాలాకు తెరలేపుతున్నారు. తక్కువ ధరలకే అంగట్లో బిర్యానీల పేరుతో రోడ్డు మీద బ్రతుకుతున్న పేద వ్యాపారస్తుల కడుపు కొడుతున్నారు. వారికి జీవనాధారం లేకుండా కుటుంబాలను రోడ్డున పడేస్తున్నారు.అందులో భాగంగా చీప్ ట్రిక్స్ ప్లే చేస్తూ తక్కువ ధరలకు నాసిరకం వంటకాలను అంట కట్టేందుకు ప్రధాన రహదారిలో దుకాణాలు తెరుస్తున్నారు. నిల్వ ఉండిపోయిన మాంసానికి గుమ గుమలతో కూడిన మసాలాలు అద్దించి, వేయించిన నూనెలో మరలా వేయించి వాటిని బిర్యానికి జోడించి తక్కువ ధరలకే అమ్మేస్తున్నారని సమాచారం వినబడుతుంది. దీంతో పట్టణంలోని రోడ్డు మీద బ్రతుకుతున్న బిర్యాని కేంద్రాలు, కర్రి పాయింట్ కేంద్రాల వ్యాపారస్తులు, పనిచేస్తున్న సిబ్బంది..డబ్బు సంపాదనలో దాహం తీరని ఈ వ్యాపారస్తులపై మండి పడుతున్నారు.ఈ పోటీ ప్రపంచంలో బ్రతకడం చాలా కష్టంగా ఉంటుందని ఈ తరుణంలో మా వ్యాపారాలపై నీళ్లు చల్లుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరో వైపు ఈ దిగజారుడు వ్యాపారుల తీరు పై మానవ హక్కుల సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు ఛీ కొడుతున్నాయి.అందరం బాగుండాలి అందులో నేనుండాలి అనుకోవాలే తప్ప..అన్ని వ్యాపారాలు మేమే చేయాలి..మిగిలిన వారు చెడిపోవాలి అనే భావనతో వ్యాపారాలు చేయకూడదని, పేదలపై కాస్త మానవత్వం చూపాలని హితవు పలుకుతున్నారు.

# ఆర్థిక రంగ పురోగతి సహకార భారతి లక్ష్యం

**: సంజయ్ పచోఫర్**

**ఎన్టీఆర్ బ్యూరో అక్టోబర్ 24 సూర్య న్యూస్** వివిధ వర్గాల అభ్యున్నతె లక్ష్యంగా సహకార భారతి పనిచేస్తుందని ఆ సంస్థ కేంద్ర ప్రతినిధి సంజయ్ పచోఫర్ అన్నారు. గురువారం



ఎన్టీఆర్ జిల్లా విజయవాడలోని మాధవ సదన్ లో జరిగిన ఆంధ్ర రాష్ట్ర సహకార భారతి స్వచ్ఛంద సంస్థల ఐక్య సమావేశంలో ఆయన ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగించారు. దేశంలో ఆర్థికంగా సామాజికంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా సహకార భారతి ప్రజాస్వామ్య యుతంగా ఆర్థిక వికేంద్రీకరణతో పని చేస్తుందని తెలిపారు. ఆర్థిక రంగాన్ని ప్రగతి బాట వైపు తీసుకు వెళ్ళటం సాకార భారతి లక్ష్యమని పేర్కొన్నారు సభాధ్యక్షులు సహకార భారతి రాష్ట్ర అధ్యక్షులు అడ్డూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ పేద, వనవాసి చిన్న కారు రైతులు భూమిలేని కూలీలు, శిల్పకారులు నిత్యవేతరదారులు చేతివృత్తిదారులకు సహకార భారతి అందించే వివిధ సేవలు గురించి తెలియజేశారు. సహకార భారతి ఆయా వర్గాల సంస్థగత నిర్మాణానికి దోహదపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ రంగాలలో కృషి చేస్తున్న స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో సహకార భారతి కలిసి పని చేయాలని విజ్ఞప్తి చేశారు. స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో రాష్ట్రంలో పనిచేయటానికి గల అవకాశాలను ఒక నివేదిక రూపంలో కేంద్ర ప్రతినిధి సంజయ్ పచోఫర్ కు అందజేశారు. ఈ కార్యక్రమానికి ఎన్ ఈ సి మెంబర్ జానకి దేవి సమన్వయకర్తగా వ్యవహరించగా వివిధ జిల్లాల నుంచి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైతాంగానికి తక్షణమే ఆదుకోవాలి: వైసీపీ సమన్వయకర్త తన్నీరు

**ఎన్టీఆర్ బ్యూరో అక్టోబర్ 24 సూర్య న్యూస్** పెనుగంచిప్రోలు వత్సవాయి మండలాల్లో ఇటీవల కాలంలో వరదల వలన నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పాత వేమవరం ముచ్చింతాల అనిగండ్లపాడు గ్రామాల్లో రైతులతో కలిసి పర్యటించనున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు.వత్సవాయి, పెనుగంచిప్రోలు మండలాల్లోని పాత వేమవరం ముచ్చింతాల అనిగండ్లపాడు గ్రామంలోని ఇటీవల కాలంలో వరదల్లో నష్టపోయిన రైతాంగానికి చెందిన ముఖ్యంగా కోతకు, ఇసుక మేటకు గురైన పొలాలకు ప్రభుత్వం తక్షణం నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఇంకా ఎన్యురేషన్ సరిగా అవ్వని వారికి నష్టం పరిహారం రాని వారికి వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ రైతులతోవైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కోతకి గురైన పంట పొలాలని పర్యటించిన నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు.ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ మొన్నటి వరదలకు మున్నేరు వరద ఉధృతికి తువ్వకాలవకు గండిపడటం వల్ల ఆలూరుపాడు మీదగా పాత వేమవరం, ముచ్చింతాల అనిగండ్లపాడు గ్రామంలోని పంట నష్టం జరిగితే నష్టపరిహారం పంట నష్టం జరిగిన అందరికీ కాకుండా కొంతమంది వరకే ప్రభుత్వం ఇచ్చిందని అదే వైయస్సార్ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి నష్టపరిహారం తక్షణమే అందించిందని పొలాలు కోతకి గురై ఐదు నుంచి పది అడుగుల ఎత్తులో ఇసుక మేటలు వేయడం వల్ల రైతులు ఆ




ఇసుక వల్ల పంట వేసుకోవాలంటే ఇబ్బంది కరంగా ఉంటుంది, కావున ప్రభుత్వం వెంటనే ఎకరానికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించి, ప్రభుత్వం ఈ ఇసుకను తీసుకోవడానికి రైతులకి వెసులుబాటు కల్పించాలని ఈ ఇసుక తరలింపుటకు లేబర్ (కూలి వాళ్లు) తో కాకుండా యంత్రాలు మిషన్ తోటి రైతులకు సేవించుటకు అవకాశం ఇవ్వాలని, అలాగే తువ్వకాలవ గండ్లు పడిన ప్రదేశాలలో గండ్లు తక్షణమే పోడ్చాలని రైతులు పంటలు వేసుకోవడానికి వెసులుబాటు కనిపించాలని చెప్పి ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు ఎంపీపీ మార్కపుడి గాంధీ వత్సవాయి ఎంపీపీ రమాదేవి-తిరుపతిరావు, పెనుగంచిప్రోలు జడ్పిటిసి వూట్ల నాగమణి వత్సవాయి జడ్పిటిసి ఏసుపోగు దేవమణి ఎంపీటీసీలు కాకాని స్రవంతి-హరి యమ్.శివ కృష్ణ, లోకేష్, సర్పంచ్లు పాపినేని వెంకటేశ్వరరావు జక్కులూరి శ్రీనివాసరావు నగేష్ విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థాన డైరెక్టర్ నంబూరి రవి మాజీ సొసైటీ అధ్యక్షులు గింజుపల్లి సూర్యనారాయణ మాజీ సొసైటీ అధ్యక్షులు వేమిరెడ్డి వెంకటరామిరెడ్డి వేమవరం గ్రామ పార్టీ సీనియర్ నాయకుడు మాదల రంగారావు,జగ్గయ్యపేట మండలపార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మక్కపేట నాయకులు కనగాల రమేష్, భీమవరం మాజీ సొసైటీ అధ్యక్షులు చింతకుంట్ల వెంకటరెడ్డి రాష్ట్ర ఎస్సీ సెల్ మాజీ కార్యదర్శి కన్నమాల శామ్యూల్ దేవినేని రామారావు రైతు నాయకులు చుచ్ నాగభూషణ్ మండల ట్రేడ్ యూనిట్ ప్రెసిడెంట్ దేరంగుల శీను రాష్ట్ర మైనింగ్ మాజీ డైరెక్టర్ బత్తుల రామారావు కొత్త వేమవరం గ్రామ నాయకులు వెంకటేష్, వెంకటేశ్వర్లు రైతు సోదరులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ విభాగాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### జగన్ పై వాసిరెడ్డి పద్మ చేసిన వ్యాఖ్యలు ఖండిస్తున్నా

## వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త తన్నీరు

**జగ్గయ్యపేట అక్టోబర్ 24 సూర్యన్యూస్** వాసిరెడ్డి పద్మ మాజీ ముఖ్యమంత్రి జగన్ పై చేస్తున్న వ్యాఖ్యలు చాలా బాధాకరంగా ఉన్నాయని,వాటిని ఖండిస్తున్నాని వైసీపీ



జగ్గయ్యపేట నియోజకవర్గ కో ఆర్డినేటర్ తన్నీరు నాగేశ్వరరావు అన్నారు.గురువారం ఆయన మీడియా తో మాట్లాడారు. ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలు క్యాబినెట్ హోదా కలిగిన మహిళ కమీషనర్ పదవి అనుభవించి,ఇటీవల కూడా జగ్గయ్యపేట ఇన్చార్జిగా కావాలి అని స్వయంగా జగన్ ను కలిసి అడిగినప్పుడు కూడా లేని బాధ ఇప్పుడు రాజీనామా చేయగానే జగన్ పై వ్యాఖ్యలు చేయటం చాలా బాధగా,ఆశ్చర్యంగా ఉందని అన్నారు. 2014లో రాష్ట్ర అధికార ప్రతినిధిగా అవకాశం ఇచ్చి పార్టీపై అన్ని విధాలుగా స్పందించే విధంగా జగన్ కల్పించారు. అదేవిధంగా 2019లో ప్రభుత్వం వచ్చిన వెంటనే రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్మన్ గా క్యాబినెట్ హోదా కల్పించిన జగన్ పై ఆమె చేస్తున్న వ్యాఖ్యలు దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉన్నాయని మండిపడ్డారు,పార్టీలు మారేవారు మారండి మీకు ఎలాగో అధికారం లేకపోతే ఉండలేరు, వెళ్లేవారు వెళ్లండి అంతేగాని గౌరవం ఇచ్చిన నాయకుడి పై వ్యాఖ్యలు చేయడం సరికాదని ఇప్పుడు బురద చల్లుతారా,ఇదేనా మీ విజ్ఞత, మహిళా సాధికారత కోసం జగనన్న ఎంత కృషి చేశారో మీకు తెలియదా, మీ స్వలాభం కోసం ఇలా మాట్లాడడం విజ్ఞత కాదని అన్నారు.

## లంబాడ హక్కుల జిల్లా ప్రధాన కార్యదర్శి గా అభిరామ్

**మహబూబాబాద్ అక్టోబర్ 24 సూర్య న్యూస్:** సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో బుధవారం జరిగినటువంటి లంబాడీ హక్కుల పోరాట సమితి నంగరభేరి రాష్ట్ర అధ్యక్షుడు మూడవత్



రాంబల్ నాయక్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించినట్లు బయ్యారం మండల లంబాడ హక్కుల పోరాట సమితి నాయకులు అభిరామ్ గురువారం తెలిపారు.ఈసందర్భంగా నూతనంగా మహబూబాబాద్ జిల్లా కమిటిని జిల్లా అధ్యక్షులు , ప్రధాన కార్యదర్శులు ఎన్నుకోవడం జరిగింది.ఈ ఎన్నికలో మానుకోట జిల్లా అధ్యక్షులుగా ఆంగోత్ చందూలాల్ నాయక్ మానుకోట జిల్లా లంబాడి హక్కుల పోరాట సమితి నంగారాబేరి ప్రధాన కార్యదర్శిగా ఇస్లావత్ అభిరామ్ నాయక్ ను నియమించడం జరిగిందని తెలిపారు.నియమకాన్ని , సహకరించిన వారికి కొట్య నాయక్,జాతీయ ప్రధాన కార్యదర్శి గుగులోత్ హరినాయక్ కు , వెంకట్ నాయక్ కు సీనియర్ నాయకులు బనోత్ రాము నాయక్ , బోడ లక్ష్మణ్ లంబాడి హక్కుల పోరాట సమితి ముఖ్య నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## అంగన్వాడీ కేంద్రానికి కుర్చీల వితరణ



**మణుగూరు అక్టోబర్ 24 సూర్య న్యూస్:** మండలానికి చెందిన ప్రముఖ వ్యాపారి దోసపాటి ధర్మారావు- స్వర్ణ ల మనువడు దోసపాటి హేమంత్ పుట్టినరోజు సందర్భంగా కుంకుడు చెట్ల గుంపు అంగన్వాడీ కేంద్రానికి రూ.3300 విలువైన 15 మంది చిన్న పిల్లల కుర్చీలు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా అంగన్ వాడీ కేంద్ర బాధ్యురాలు సుమ మాట్లాడుతూ.. తమ విజ్ఞప్తిని విని వారి మనువడు హేమంత్ పుట్టినరోజు సంధర్భంగా చిన్నారులకు కుర్చీలు అందించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ దాతలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దోసపాటి నరేందర్, మౌనిక, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### గ్రామసభల ద్వారా భూ రీసర్వే

## సమస్యలు పరిష్కారం:తహసిల్దార్ నాగరాజు

**తుగ్గలి అక్టోబర్ 24సూర్య న్యూస్** గ్రామ సభల ద్వారా రైతులకు సంబంధించిన భూ రీసర్వే సమస్యలు పరిష్కారం అవుతాయని తుగ్గలి తహసిల్దార్ నాగరాజు తెలియజేశారు.



గురువారం రోజున మండల కేంద్రమైన తుగ్గలి లోని స్థానిక సీతారాముల దేవస్థానం కమ్యూనిటీ హాల్ నందు రెవిన్యూ అధికారుల సమక్షంలో గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సభలో రైతులు అందజేసిన భూ సమస్యల అర్జీలను అధికారులు స్వీకరించి,ఆ సమస్యల పరిష్కారం కృషి చేస్తున్నారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామ సభలో అందజేసిన రైతుల యొక్క ప్రతి ఒక్క సమస్యలను పరిష్కరిస్తామని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ సుధాకర్, వీఆర్వో లు నవీన్ పటేల్ రెడ్డి,రహిమాన్,గ్రామ సర్వేయర్ రాజేంద్ర,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ హైవేను పరిశీలించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్

### ప్రజల నుండి నేషనల్ హైవే సమస్యలు స్వీకరణ

### నియమ నిబంధనలతో నేషనల్ హైవేను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు

**దుత్తలూరు అక్టోబర్ 24 సూర్య న్యూస్** ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కాకర్ల సురేష్ నేషనల్ హైవే అధికారులు అలాగే మండల రెవిన్యూ అధికారులతో సంయుక్తంగా



కలసి దుత్తలూరు నుండి జలదంకి వరకు నేషనల్ హైవే డ్రైన్లు మరియు హైవే రోడ్డు పనుల ప్రత్యక్షంగా పర్యవేక్షించి, ప్రజల వద్ద నుండి సమస్యలను స్వీకరించి, వారికి తగిన న్యాయం చేస్తారని తెలిపారు. అంతేకాకుండా రోడ్డు విస్తరణలో భాగంగా ఇల్లు, స్థలములు కోల్పోయిన బాధితులకు కంపెన్సషన్ వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అనివార్య కారణాల వలన రాని యెడల సమస్యను పరిశీలించి, కంపెన్సషన్ ఇప్పించేందుకు కృషి చేస్తానని అన్నారు. నేషనల్ హైవే పనులను త్వరితిగతిన పూర్తి చేసి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో దుత్తలూరు, వింజమూరు, కలిగిరి మరియు జలదంకి తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కబేల సెంటర్లో అక్రమ నిర్మాణం

### ప్లానింగ్ సెక్రటరీ ప్రియాంక కనుసైగలోనే పెంట్ హౌస్ నిర్మాణం

**విజయవాడ అక్టోబర్ 24 సూర్య న్యూస్** విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 45వ డివిజన్లో కబేల సెంటర్లో ఓ అక్రమ నిర్మాణానికి ప్లానింగ్ సెక్రటరీ ప్రియాంక గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు, జనసేన పార్టీకి చెందిన అక్రమ నిర్మాణానికి, ప్లానింగ్ సెక్రెటరీ ప్రియాంక రెడ్ కార్పెట్ వేసారని అందుకనే ఈ అక్రమ నిర్మాణం వైపు కన్నెత్తి చూడడం లేదని ప్రచారం జరుగుతోంది. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అక్రమాలు చేస్తే సహించమని మాటల చెబుతున్నప్పటికీ పశ్చిమ నియోజకవర్గంలో ఉన్న కొంతమంది జనసేన నాయకులు అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ టౌన్ ప్లానింగ్




అధికారులను సైతం బెదిరిస్తున్నారని ప్రచారం జరుగుతుంది. ప్లానింగ్ సెక్రటరీ ప్రియాంక ఈ అక్రమ నిర్మాణాన్ని ప్రోత్సహిస్తూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లకుండా అక్రమ నిర్మాణా దారులతో చేతులు కలిపారని ఈ ప్రాంతంలో ప్రచారం ఊపు అందుకుంది, అందుకనే ఈ అక్రమ నిర్మాణం పై పెంట్ హౌస్ నిర్మాణం చేపట్టినప్పటికీ ప్లానింగ్ సెక్రెటరీ ప్రియాంక, ఏటువంటి చర్యలు తీసుకోలేదు. ఈ అక్రమ నిర్మాణాలపై విజయవాడ మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర స్పందించి ప్లానింగ్ సెక్రటరీ ప్రియాంక వ్యవహారంపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు.

### గుమ్మనూరు జై రామ్ ఆదేశిస్తే

## ఎక్కడికైనా వస్తా

**: ప్రజా బంధువు ఆర్ఆర్ రమేష్**

**పామిడి అక్టోబర్ 24 సూర్య న్యూస్** గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు మరియు పామిడి మండల్ ఇన్చార్జ్ ఆదేశాల మేరకు పామిడి పట్టణంలో ప్రజాబంధువు ఆర్ఆర్



రమేష్ ఆ కాలనీ వాసులతో మాట్లాడుతూ ఎక్కడైనా సమస్యలు ఉంటే అడిగి తెలుసుకుని పరిష్కరించేందుకే వచ్చామన్నారు ఎందుకంటే గతంలో చాలామంది రాజకీయ నాయకులు ఎన్నికల సమయంలో ఓట్లు వేయించుకొని ఎన్నికలు అయిన తర్వాత మీరెవరో నేనెవరో అనే విధంగా దీనికి భిన్నంగా ఆర్ఆర్ రమేష్ స్వయానా కాలనీలకు వెళ్లి సమస్యలు తెలుసుకుని పామిడి మండలం ఇన్చార్జి ఈశ్వర్ తెలియజేసి పరిష్కరిస్తామన్నారు. ప్రజాబంధువు రమేష్ మాట్లాడుతూ పామిడి పట్టణంలో ప్రతి కాలనీలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నా అభిమానులు ద్వారా పట్టణాన్ని అభివృద్ధి చేసి చూపించి ఎమ్మెల్యే గుమ్ములూరు జయరాంకు ఎక్కడ కూడా చెడ్డ పేరు రాకుండా అందర్నీ కలుపుకొని పోయి సమస్యలు పరిష్కరిస్తా అన్నారు త్వరలో కూడా ప్రతి గ్రామానికి వెళ్లి ప్రతి కార్యకర్త దగ్గరకు వెళ్లి పార్టీ కోసం జయరాం గెలుపు కోసం పనిచేసిన వారు ఎవరు అధైర్య పడకండి అందరికి రాబోయే రోజుల్లో మంచి రోజులు వస్తాయి అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన పార్టీ నాయకులు అంబేద్కర్ కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### బీసీ ఐఎఎస్ అధికారి అమోయ్ కుమార్‌పై

## ఆరోపణలు విడ్డూరం : లింగంగౌడ్

**మిర్యాలగూడ టౌన్ అక్టోబర్ 24 సూర్య న్యూస్ :** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఏవైనా బడుగు బలహీన వర్గాలకు చెందిన ఐఏఎస్,ఐపిఎస్ అధికారులపైనే నిరాధారమైన ఆరోపణలు చేస్తు టార్గెట్ చేస్తున్నారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ ఆ పార్టీ,ఈ పార్టీ అనే తేడా లేకుండా బీసీలనే



వేధింపులకు గురి చేస్తున్నాయని,ఈడీ పేరుతో బలహీన వర్గాలకు చెందిన సీనీయర్ ఐఏఎస్ అధికారి అమోయ్ కుమార్ పై నిరాధారమైన ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు.నీతి,నిజాయితి, నిబద్దత గల సీనియర్ అధికారిపై ఆరోపణలకు గురిచేస్తూ ఈవిధంగా వేదిస్తు వారి యెక్క మనో ధైర్యాన్ని దెబ్బ తీయడం భావ్యం కాదని అన్నారు.అంతేగాకుండా ఐఏస్,ఐపిఎస్ అధికారుల పోస్టింగుల విశయంలో కూడా కుల వివక్ష కొనసాగుతుందనీ వెనుకబడిన వర్గాల ఐఏఎస్,ఐపిఎస్ పోస్టింగ్ ల కేటాయింపుల్లో ప్రాధాన్యత లేని,లూప్ లైన్ పోస్ట్ ల్లో ఉంచుతున్నారు. కేవలం రెండు,మూడు కులాలకే ప్రాధాన్యతనిస్తూ మిగితా కులాలను చిన్న చూపు చూడడం సరికాదన్నారు. సామాజిక న్యాయం పాటించి బీసీలకు ప్రాధాన్యత గల పోస్టులు కేటాయించాలని లింగంగౌడ్ కోరారు.ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, ఏం.డి ఫారూఖ్, శేఖర్, సైదులు, రవి తదతరులు పాల్గొన్నారు.

## ప్రమాద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే తాతయ్య



**జగ్గయ్యపేట అక్టోబర్24 సూర్యన్యూస్** పట్టణంలోని చెరువు బజారునకు చెందిన బత్తుల ఉమామహేశ్వర రావు,బత్తుల మురళీకృష్ణ, బత్తుల నరసింహారావు బత్తుల ఉజ్వల్ తెలంగాణ రాష్ట్రం భద్రాచలం నుండి జగ్గయ్యపేటకు తిరిగి ప్రయాణమై వస్తూ మార్గమధ్యంలో రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడ్డారు.ఖమ్మం మమత హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు.ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఖమ్మం హాస్పిటల్ కి వెళ్లి వారిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.

### శ్రీ వెంగమాంబ సన్నిధి లో

## ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ కమిటీ

### భక్తి శ్రద్ధలతో అమ్మవారికి పొంగళ్ళు సమర్పించిన భక్తులు



**దుత్తలూరు అక్టోబర్ 24 సూర్య న్యూస్** దుత్తలూరు మండలం, నల్లవాడ గ్రామంలో వెలసియున్న శ్రీ వెంగమాంబ పేరంటాలు అమ్మవారి దేవస్థానంలో గురువారము శ్రీ వెంగమాంబ అమ్మవారి కి ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు మరియు కార్యనిర్వహణాధికారి గారి ఆధ్వర్యంలో, ఆల య అర్చకులుచే ఉద యం అభిషేకం కార్యక్ర మము, అలాగే ప్రత్యేక చందన అలంకారము,



కుంకుమార్చన మరియు ఉ 11.00 లకు పల్లకిసేవ, మహానైవేద్యము కార్యక్రమములు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పొంగళ్ళు సమర్పించి అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా వచ్చిన భక్తులకు మధ్యాహ్నం ఉచితంగా అన్నదాన కార్యక్రమము నిర్వహించడం జరిగింది.

### ప్రతి ఒక్కరూ పరిసరాలు....

## పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### పంచాయతీ కార్యదర్శి సురేంద్రనాథ్

**ఏపీ స్టేట్ బ్యూరో అక్టోబర్ 24 సూర్య న్యూస్:** గ్రామంలో సిజినల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రతగా ప్రతి ఒక్కరూ ఉంచుకోవాలని,అది మనందరి బాధ్యత అని




పంచాయతీ కార్యదర్శి సురేంద్రనాథ్ నంచర్ల గ్రామ ప్రజలకు సూచించారు. గురువారం నంచర్ల గ్రామంలో వీధులలో పేరుకుపోయిన మట్టిని మరియు కాలువలలో ఉండిపోయిన ఒండు మట్టిని పంచాయతీ కార్మికుల చేత క్లీన్ చేయించి, ప్రతి వీధిలో బ్లీచింగ్ పౌడర్ ను చల్లించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరూ మనం నివాసం ఉన్న ప్రాంతాలలో ఎప్పటికప్పుడు పరిసరాలను పరిశుభ్రంగా చేయించుకుంటూ నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని తెలిపారు. వ్యర్థ పదార్థాలను మరియు బట్టలు ఉతికిన నీళ్లను బయట వేయడం మానుకోవాలని కోరారు.

# శేషగిరి నగర్ లో కమ్యూనిటీ కాంటాక్ట్ తనిఖీలు

### 37 ద్విచక్ర వాహనాలు, రెండు ఆటోలు, కారు స్వాధీనం చేసుకున్న పోలీసులు

**మణుగూరు అక్టోబర్ 24 సూర్య న్యూస్ :** మున్సిపాలిటీ పరిధిలోని శేషగిరి నగర్ ఏరియాలో డీఎస్పీ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఉదయం కమ్యూనిటీ కాంటాక్ట్ తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో సరైన ధ్రువపత్రాలు లేని 37 ద్విచక్ర వాహనాలు, రెండు ఆటోలు, ఒక కారు ను పోలీసులు స్వాధీనం చేసుకొని స్టేషన్ కు తరలించారు. అనంతరం డిఎస్పీ మాట్లాడుతూ ఈ కమ్యూనిటీ కాంటాక్ట్ నిర్వహించడం యొక్క ఉద్దేశం అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్న, నిషేధిత వస్తువులు తీసుకువచ్చి విక్రయాలు చేసిన వాటిని నివారించడం కోసమే ఈ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమని తెలిపారు. ఈ ప్రాంత ప్రజలను ఇబ్బందులకు గురి చేసేందుకు కాదని, దీనివలన ప్రజా సంబంధాలు ఏర్పడడమే కాకుండా ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ప్రయోజనం ఉంటుందన్నారు. ముఖ్యంగా నిషేధిత గంజాయి, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. యువత మత్తు





పదార్థాలకు బానిసలుగా మారుతున్నారని తెలియజేశారు. అలాగే సైబర్ నేరాలు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారితో జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ పరిసర ప్రాంతాల్లో నిషేధిత గంజాయి విక్రయాలు చేసిన, సేవించిన సమాచారం ఇవ్వాలని శేషగిరి నగర్ నివాసులను డిఎస్పి కోరారు. ఈ తనిఖీల్లో సిఐ సతీష్ కుమార్, ఎస్సై మేడ ప్రసాద్, ఏడూళ్ల బయ్యారం ఎస్సై రాజ్ కుమార్, అశ్వాపురం ఎస్సై తిరుపతి, రాహుఫ్ లు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య
శుక్రవారం 25 అక్టోబర్, 2024

## రెండో రోజు రి సర్వే భూ సమస్యల గ్రామ సభ

**దేవరపల్లి అక్టోబర్ 25 సూర్య న్యూస్** గౌరీపట్నం రెవిన్యూ గ్రామానికి సంబందించి, గౌరీపట్నం గ్రామం లో 2 వ రోజు జరిగిన రీ – సర్వే భూ సమస్యల గ్రామ సభ




జరిగింది. ఈ కార్యక్రమం నకు తహసీల్దార్ డివిజన్ సర్వేయర్ ,%ణ ు%మండల సర్వేయర్ R I పంచాయతీ సెక్రటరీ, సర్పంచ్, VRO's, గ్రామ సర్వేయర్లు,గ్రామ రైతులు,హాజరు అయినారు. సర్వేకు సంబందించిన పిర్యాదు లు 42, రెవిన్యూ కు సంబందించి 7 దరఖాస్తులు వచ్చినవి. వాటిని త్వరలో పరిస్కారం చేస్తాము అని చెప్పడం జరిగింది.

### నాయి బ్రాహ్మణులకు ఎప్పటికీ అండగా ఉంటుంది

## ఉమ్మడి ప్రభుత్వం : టీడిపి నాయకులు



**హిందూపురం అక్టోబర్ 24సూర్య న్యూస్** నాయి బ్రాహ్మణులను వివిధ దేవాలయ కమిటీలలో చోటు ఇవ్వాలని ఉమ్మడి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చంద్రబాబు పవన్ కళ్యాణ్ బాలయ్య చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉన్నాము అని హర్షాన్ని వ్యక్తం చేసిన పురం నాయి బ్రాహ్మణులు. ఈ కార్యక్రమం లొ టీ డి పి నాయకులు,పురం నాయి బ్రాహ్మణులు తదితరులు పాల్గొన్నారు.

### ముస్లింల స్మశాన వాటిక కొరకు...

## స్థలాన్ని కేటాయించండి

గ్రామ సభలో అర్జీ అందజేసిన ముస్లింలు.

**తుగ్గలి అక్టోబర్ 24సూర్య న్యూస్** ముస్లింలకు సంబంధించి స్మశాన వాటిక కొరకు స్థలాన్ని కేటాయించాలని తుగ్గలి ముస్లిం పెద్దలు తహసిల్దార్ నాగరాజు వింత పత్రాన్ని





అందజేశారు. గురువారం రోజున నిర్వహించిన గ్రామసభలో ముస్లింలు తుగ్గలి తహసిల్దార్ నాగరాజు కు స్మశాన వాటిక స్థలం కోసం అర్జీ ను అందజేశారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు మాట్లాడుతూ ముస్లీమ్ సోదరులు ఎవరైనా అకాల మరణం చెందినపుడు స్మశానం లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నామని, ముస్లింలకు సంబంధించి స్మశాన వాటిక కొరకు స్థలాన్ని కేటాయించాలని వారు తహాసిల్దార్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్ద అల్లా బకాష్,ఇర్ఫాన్,హయత్ బాషా,కరెంట్ బాషా,నజీర్ మరియు తదితర ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

### మారెళ్ల సిపిఎం నూతన శాఖ కార్యదర్శిగా

## రంగస్వామి ఎన్నిక

**తుగ్గలి అక్టోబర్ 24సూర్య న్యూస్** మండలం పరిధిలోని మారెళ్ల గ్రామంలో సీపీఎం మండల కార్యదర్శి ఉప్పర్లపల్లి శ్రీరాములు ఆధ్వర్యంలో మారెళ్ల సిపిఎం శాఖ మహాసభ



పార్టీ సభ్యుడు రంగరాజు అధ్యక్షతన సిపిఎం నూతన కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో మారెళ్ల శాఖ పరంగా నూతనంగా గ్రామ శాఖ కార్యదర్శిగా మంగలి రంగస్వామిని మండల సిపిఎం నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా గ్రామ శాఖ కార్యదర్శిగా ఎన్నికైన మంగలి రంగస్వామి మాట్లాడుతూ సిపిఎం నాయకుల సమక్షంలో గ్రామ శాఖ కార్యదర్శిగా ఏకగ్రీవంగా నన్ను ఎన్నుకున్నందుకు హర్షం వ్యక్తం చేస్తూ, గ్రామంలోని గ్రామ ప్రజల సమస్యల కొరకు కృషి చేస్తానని, పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని గ్రామ శాఖ కార్యదర్శి మంగలి రంగస్వామి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం నాయకులు ఉప్పర్లపల్లి శ్రీరాములు, సిపిఎం ముఖ్య నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఇంటర్ కాలేజీయట్ బాస్కెట్ బాల్ మెన్ టోర్నమెంట్ కమ్

## యూనివర్సిటీ టీమ్ సెలక్షన్స్

వీసీ ఆచార్య వై. శ్రీనివాసరావు

**తూర్పుగోదావరి /రాజానగరం అక్టోబర్ 24 సూర్య న్యూస్:** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో గురువారం ఇంటర్ కాలేజీయట్ బాస్కెట్ బాల్ మెన్ టోర్నమెంట్ కమ్ యూనివర్సిటీ టీమ్ సెలక్షన్స్ ను వీసీ ఆచార్య వై.



శ్రీనివాసరావు ప్రారంభించారు. ఉమ్మడి గోదావరి జిల్లాలోని వివిధ కళాశాలల నుండి విచ్చేసిన క్రీడాకారులకు శు భాకాంక్షలు తెలియజేసిన వీసీ బాస్కెట్ బాల్ గోల్ వేసి పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం తరపున 42 రకాల క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ పోటీలలో ఎంతో ప్రతిభావంతులైన గ్రామీణ యువత వెలుగులోకి వచ్చి ఉన్నత స్థాయి పోటీలలో సత్తా చాటుతున్నారని చెప్పారు. రెండు రోజుల పాటు యూనివర్సిటీలో నిర్వహిస్తున్న ఇంటర్ కాలేజీయట్ బాస్కెట్ బాల్ మెన్ టోర్నమెంట్ కమ్ యూనివర్సిటీ టీమ్ సెలక్షన్స్ కు ఆయా కళాశాలల నుండి 13 టీమ్స్, 12 మంది వ్యక్తిగత క్రీడాకారులు హాజరయ్యారని తెలిపారు. నాకౌట్ కమ్ లీగ్ పద్ధతుల ద్వారా పోటీలు నిర్వహిస్తారని తెలిపారు. దీనిలో ప్రతిభ కనపరిచిన క్రీడాకారుల టీమ్ నవంబర్ 1 నుండి 5 వరకు బెంగళూరులో క్రైస్ట్ యూనివర్సిటీలో జరిగే సౌత్ జోన్ పోటీలలో పాల్గొంటారని అన్నారు. క్రీడాకారులతో తమ ప్రతిభతో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని శుభాకాంక్షలు తెలియజేశారు.

### రైతులకు భూ సమస్యలు లేకుండా...

## చూసుకుంటాం : ఆర్డీవో భరత్ నాయక్

**ఏపీ స్టేట్ బ్యూరో అక్టోబర్ 24 సూర్య న్యూస్** రైతులకు భూ సమస్యలు లేకుండా చూసుకుంటామని ఆర్డీవో భరత్ నాయక్ అన్నారు. గురువారం చిప్పగిరి మండలంలోని నంచర్ల గ్రామంలో రెవెన్యూ కార్యదర్శి పెద్దన్న మండల సర్వేర్ నారాయణ ఆధ్వర్యంలో తాసిల్దార్ ఇజాజ్ అహ్మద్ అధ్యక్షతన మండల రీ-సర్వే లో వచ్చిన భూ సమస్యలను పరిష్కరించ దానికి ఏర్పాటు చేసిన కర్యక్రమంలో అర్డిఓ భరత్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా






ఆయన మాట్లాడుతూ రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా, పదే పదే కార్యాలయాలకు తిప్పుకోకుండా సమస్యలను పరిష్కరించాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు. గ్రామసభ పనితీరు,రీ సర్వేపై వచ్చిన దరఖాస్తులను పరిశీలించి,అర్జీదారులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వచ్చిన దరఖాస్తులు అన్నిటికీ కూడా ఈ నెల చివరి నాటికి పరిష్కారం చూపాలని ఆర్డీవో రెవెన్యూ సిబ్బందికి ఆదేశించారు. టిడిపి సీనియర్ నాయకులు శివలింగ,పంచాయతీ కార్యదర్శి సురేంద్రనాథ్, వీఆర్వోలు మల్లికార్జున,రంగన్న,చంద్ర నాయక్, వస్పూరు స్వామి,అంజి, సర్వేర్లు వినోద్ కుమార్, అశ్విని, గోవర్ధన, హనుమ నాయక్,హౌసింగ్ అధికారి కుమార్, జనసేన నాయకులు శివ, షేక్షావలి,గ్రామ పెద్దలు, రైతులుపాల్గొన్నారు.

## అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఇంచార్జ్ ఈశ్వర్



**పామిడి అక్టోబర్ 24 సూర్య న్యూస్** ఎన్నికల సమయంలో పామిడి పట్టణంలో ట్రాఫిక్ సమస్య ఉందని తెలియ జేసినప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాతే రోడ్లు వెడల్పు చేసి చూపిస్తానని యువ నాయకుడు ఈశ్వర్ చెప్పారు అందులో భాగంగానే ఇచ్చిన మాట కోసం ట్రాఫిక్ సమస్య రాకుండా రోడ్డుకు అడ్డంగా ఉన్న దుకాణాలను తొలగిస్తూ ప్రజలకు ఏమాత్రం ఇబ్బంది కలిగించకుండా ట్రాఫిక్ సమస్య తీర్చే విధంగా సాగుతూ పామిడి పట్టణాన్ని త్వరలో అన్ని రకాల అభివృద్ధి చేసి నిరంతరం ప్రజలతో అందుబాటులో ఉండేందుకు ఆర్ఆర్ రమేష్ కు తెలియజేస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తారని తెలియజేశారు.

### పోలీసు అమరవీరుల సంస్మరణగా

## రక్తదానం అభినందనీయం

**కావలి అక్టోబర్ 24 సూర్య న్యూస్** విధి నిర్వాహణలో ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరులకు నివాళిగా రక్తదానం చేయడం అభినందనీయమని కావలి సబ్ డివిజనల్





పోలీస్ ఆఫీసర్ శ్రీధర్ పేర్కొన్నారు. గురు వారం కావలి డియస్పి కార్యాలయ ప్రాంగణం లో పోలీస్ అమరవీ రుల సంస్మరణ వారో త్సవాలలో భాగంగా రక్తదానశిబిరం నిర్వ హించారు. కావలి 1వ, 2వ మరియు రూరల్ సర్కిల్ ఇన్స్పె క్టర్లు యండి ఫిరోజ్, కె శ్రీనివాసులు, రాజే శ్వరరావు, పాపారావు ల ఆధ్వర్యంలో పలు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు, ఆటో కార్మికులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో సహా సబ్ ఇన్స్పెక్టర్లు, కానిస్టేబుళ్లు 150 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా డియస్పి శ్రీధర్ రక్తదాతలను పేరు పేరునా అభినందించి, వారికి పండ్లు, జ్యూస్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తక్షణ సమయంలో సమాచారమిచ్చినా ఇంతమంది రక్తదానానికి ముందుకు రావడం ఆశ్చర్యం కలిగించిందని పేర్కొన్నారు. పోలీసులకు సంఘీభావం తెలిపిన వారందరిని అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. రెడ్ క్రాస్ మరియు ప్రభుత్వ ఆసుపత్రి రక్తకేంద్రాల నిర్వాహకులు డాక్టర్ బెజవాడ రవికుమార్, డాక్టర్ స్వరూపరాణిల పర్యవేక్షణలో రక్తాన్ని సేకరించారు. రెడ్ క్రాస్ ప్రతినిధులు డి రవిప్రకాష్, కె హరినారపరెడ్డి, ఓరుగంటి వెంకటేశ్వర్లు, రొటేరియన్లు నల్లూరి రవికుమార్, చంద్రశేఖర్, వి సేవా ఫౌండేషన్ వినయ్ కుమార్, రహీమ్ చారిటబుల్ ట్రస్ట్ మహ్మద్ అబ్దుల్ హలీం, ప్రియదర్శిని మహిళా మండలి ఖాదర్ బీ, గుడ్ మాన్ ట్రస్ట్ సోమిశెట్టి బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

### నంచర్ల గ్రామ సమస్యలను

## పరిష్కరించండి

ఆర్డీవో భరత్ నాయక్ వినతి పత్రాన్ని అందజేసిన జనసైనికులు

**ఏపీ స్టేట్ బ్యూరో అక్టోబర్ 24 సూర్య న్యూస్** చిప్పగిరి మండలంలోని మారుమూల గ్రామమైన నంచర్ల గ్రామ అభివృద్ధికి సహకరించాలని జనసేన నాయకులు ఆర్డిఓ భరత్ నాయక్ వినతి పత్రాన్ని అందజేశారు. గురువారం భూ రీ-సర్వే లో సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గ్రామసభకు ఆర్డీవో భరత్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ జనసేన నాయకులు శివ,శిక్షావలి గ్రామంలో ఉన్న



సమస్యలైన గ్రామానికి రోడ్డు ఏర్పాటు,విద్యార్థుల కోసం ప్రభుత్వ బస్సులు ఏర్పాటు మరియు గ్రామంలో ఉన్న తాగునీటి సమస్యపై గ్రామ ప్రజల తరఫున వినతి పత్రాన్ని అందజేశారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన ఆర్డీవో భరత్ నాయక్ గ్రామంలో ఉన్న సమస్యలపై కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అనంతరం జనసేన నాయకులు మాట్లాడుతూ గ్రామంలో ప్రజలకు ఉన్న సమస్యల పరిష్కారానికి అహర్నిశలు తమ నాయకుడు వలె పనిచేస్తామన్నారు.

### ఇరిగేషన్ అధికారులు...

## నిర్లక్ష్యం వీడాలి

**విడవలూరు అక్టోబర్ 24 సూర్య న్యూస్ :** నీటిపారుదల శాఖ అధికారులు ఇప్పటికైనా నిద్రలేచి, నిర్లక్ష్యం వదలి రైతుల కోసం పనిచేయాలని మండలంలోని చౌక చర్ల గ్రామానికి చెందిన రైతులు కోరారు. ఈ మేరకు మండలంలోని చౌకచర్ల గ్రామ చెరువు వద్ద గురువారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 500 ఎకరాల విస్తీర్ణం కలిగిన చౌక చర్ల చెరువుకు 7 తూములు ఉన్నాయని, ఈ తూముల ద్వారా దాదాపు



4 ఎకరాలకు సాగునీరు అందిస్తుందని తెలిపారు. అయితే గత రెండు సంవత్సరాల నుంచి చెరువుకు ఉన్న రెండు తూములలో నీటిని నియంత్రించే చెక్కలు దెబ్బతిన్నాయని వీటిని మరమ్మత్తులు చేయాలని సంబంధిత అధికారులు కోరినా కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల ఆ రెండు తుమ్ముల కింద ఉన్న వరి సాగు పొలాల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. నీటిని నియంత్రించే చెక్కలు దెబ్బ తినటంతో చెరువులోకి వచ్చిన కొద్దిపాటి నీరు కూడా ఈ తిరుమల నీటిని నియంత్రించే చెక్కలు దెబ్బ తినటంతో చెరువులోకి వచ్చిన కొద్దిపాటి నీరు కూడా ఈ తూముల ద్వారా పంట పొలంలోకి చేరి పొలాలు నీట మునుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా చెరువుకు వచ్చే కాలువను కూడా పూడిక తీయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే చెరువు కలుజు విషయంలో కూడా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని వాపోయారు. దీనివల్ల చెరువు ఆయకట్టు పరిధిలోని రైతులంతా తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన చెందారు. ఈ విషయాన్ని త్వరలోనే కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని వారు తెలిపారు. ఇప్పటికైనా నీటిపారుదల శాఖ అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి రైతుల కొరకు పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు చిన రాగయ్య, సుధాకర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, విజయ, గోవర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## 20 లక్షల ఉద్యోగ కల్పనే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టడీ సర్కిల్ ప్రారంభోత్సవం ...స్కిల్ డెవలప్ సెంటర్స్ ఏర్పాటు కృషి

**విజయవాడ అక్టోబర్ 24 సూర్య న్యూస్ :** నిరుద్యోగులకి ఉద్యోగ కల్పనే ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా తిరువూరులో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస రావు పటోత పరీక్షలకు ఉచితంగా శిక్షణ ఇచ్చేందుకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయడం శుభ పరిణామం.. నిరుద్యోగ యువతి, యువకులకు ఈ స్టడీ సర్కిల్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. తిరువూరు మండలం లక్ష్మీపురం గ్రామంలో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డా" బిఆర్ అంబేద్కర్ స్టడీ సర్కిల్ సెంటర్ ను గురువారం ఎంపి కేశినేని శివనాథ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎంపి కేశినేని శివనాథ్ కు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఘన స్వాగతం పలికారు. రిబ్బన్ కట్ చేసి స్టడీ సర్కిల్ ను ఎంపి కేశినేని శివనాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు ఉచిత కోచింగ్ సెంటర్ ను ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ రావుకి ప్రత్యేక అభినందనలు తెలిపారు... తిరువూరు నియోజక వర్గంలో స్కిల్ డెవలప్మెంట్





ద్వారా నాలుగు లేదా ఐదు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటుకు కృషి చేస్తున్నారు.. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల యువత ఉద్యోగాలు లేక నిరుద్యోగ సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. నిరుద్యోగులు ఈ స్టడీస్ సర్కిల్ ద్వారా ఉపయోగించుకుని పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు. ఇక ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ స్టడీ సర్కిల్ ద్వారా తిరువూరు నియోజకవర్గ నిరుద్యోగులతో పాటు రాష్ట్రంలోని నిరుద్యోగులు అందరూ ఉద్యోగాలు వచ్చేవరకు ఉచిత శిక్షణ పొందవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణ-గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు, తిరువూరు నియోజకవర్గ పరిశీలకులు చిట్టాబత్తిన శ్రీనివాసరావు (చిట్టిబాబు) ,తిరువూరు మండల పార్టీ ప్రెసిడెంట్ వెంకట నర్సారెడ్డి, ఎన్డీయే కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సహకరించకపోతే ఎంతటి వారిని

# ఉపేక్షించబడును

**తాసిల్దార్ శ్రీధర్ మూర్తి**

**పామిడి అక్టోబర్ 24 సూర్య న్యూస్** జిల్లా కలెక్టరు మరియు రెవెన్యూ డివిజినల్ అధికారి, గుంతకల్ ఆదేశముల మేరకు పెన్నా నది లో గల ఆక్రమణలను గుర్తించుటకు



గురువారం 6 టీములుగా ఏర్పాటు అయి ఆక్రమనలను గుర్తించి కొలవడమైనది. వ్యవసాయము చేసుకొనడం ద్వారా, ఇటుకుల బట్టీలు , రేకుల షెడ్డులు వేసుకొని ఉండడం ద్వారా ఆక్రమణలో ఉన్నట్లు గుర్తించడమైనది. సదరు ఆసాముల జాబితాలు తయారు చేయబడు చున్నవి. పెన్నా నది ఆక్రమణలో పంటలు వేసిన రైతులు సర్వే చేయునపుడు కొందరు వారి వివరములు తెలుపగా మరికొందరు ఉద్దేశపూర్వకంగా నే అందుబాటులో ఉండక వారి పంటల దగ్గర ఎటువంటి సమాచారము లభించలేదు. వ్యవసాయము చేయుచోట సంబంధిత వారు ఉద్దేశపూర్వకంగా హాజరు కాకుండా పోయినా, లేదా వారి సరైన వివరములు తెలుపనిచో అట్టి వారి పంటలను తొలగించడానికి కూడా వెనకాడబోమని ఎందుకంటే పై అధికారులు ఆదేశాల మేరకు వర్షాలు వచ్చినప్పుడు ప్రజలకు ఇబ్బంది కలిగిస్తూ వర్షపు నీరు వచ్చి వందలాది కుటుంబాల్లో నష్టపోయారు అవేవిని జరగకుండా అందరికీ ఉపయోగంగా ఉండేందుకే ఈ సర్వే చేస్తున్నామని తెలియజేశారు.

## మనుబోలుపాడు దళితులపై

# అక్రమ కేసుల..!

**ఘటన స్థలానికి చేరుకుని బాధిత కుటుంబాలతో భూములను పరిశీలన**

**మాజీ ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యులు కొప్పాల రఘు**

**నెల్లూరు అక్టోబర్ 24 సూర్య న్యూస్** దగదర్తి మండలం, మనుబోలుపాడు గ్రామ రెవెన్యూ నందు దళిత వర్గాలకు చెందిన పదిమంది ఎస్సీ కుటుంబాల వారిపై అగ్రకులాల



ఆధిపత్యం దౌర్జన్యంతో అమాకులైన పేద వారిపై అక్రమ కేసులను బనాయించిన తీరుపై ఖండించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు, జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ మాజీ సభ్యులు కొప్పాల రఘు. ఈ సందర్భంగా కొప్పాల రఘు దగదర్తి తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో బుధవారం మాట్లాడుతూ మనుబోలుపాడు గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 18లో 9 ఎకరాల 60 సెంట్లు ప్రభుత్వ భూమికి సంబంధించి గ్రామపంచాయతీ తీర్మానంలో ప్రకటించుకున తీర్మానం మేరకు 10 సంవత్సరాల నుంచి వ్యవసాయం సాగు చేసుకుంటున్న దళిత రైతులను స్థానిక ఆగ్రహం కులాల నాయకులు పమిడి రవికుమార్ చౌదరి వారి అనుచరులతో రెవెన్యూ, పోలీస్ అధికారులను తప్పుదారి మళ్లించి అక్రమ కేసులను కట్టించిన తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ విషయంపై జిల్లా ఉన్నతస్థాయి అధికారులు అయినా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ గారి దృష్టికి తీసుకువెళ్లి సివిల్ వివాదాలను క్రిమినల్ కేసులు కింద నమోదు చేసిన తీరుపై చర్యలు చేపట్టాలని కోరుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పైడి రవి, సురేష్ కుమార్,గోను ప్రసాద్ మరియు బాధిత కుటుంబాలు పాల్గొన్నారు.

## దీపావళిలో నిబంధనలు ఉల్లంఘిస్తే

# కఠిన చర్యలు తీసుకుంటాం

**మండల తాసిల్దార్ విద్యాపతి**

**గోపాలపురం అక్టోబర్ 24 సూర్య న్యూస్:** దీపావళి మందు సామాగ్రి విక్రయాలలో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, మండల తాసిల్దార్ సిహెచ్



విద్యాపతి హెచ్చరించారు. గురువారం మండలంలోని దొండపూడి గ్రామంలో దీపావళి మందు సామాగ్రి అమ్మే ప్రదేశాలను మండల తాసిల్దార్ విద్యాపతి పరిశీలించారు. ఎంతటి వారైనా నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు. గ్రామం మధ్యలో ఎవరైనా దీపావళి సామాగ్రిని విక్రయించిన ఎడల చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గ్రామానికి దూరంగా ఎవరికి హానికరం లేని ప్రదేశాలలో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. దీపావళి అమ్మే ప్రదేశాలలో ఇసుక, నీటి డ్రమ్ములు, తప్పకుండా ఏర్పాటు బిచేయాలన్నారు. .గోపాలపురం మండలంలో దీపావళి మందు సామాగ్రి అమ్ముకునేందుకు పర్మిషన్ కోసం ఏడుగురు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. గోపాలపురంలో మూడు. చిట్యాల గ్రామంలో ఒకటి. దొండపూడి, రాజంపాలెం లో మూడు దరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు.

## రాయలచెరువులో ఉచిత కంటి వైద్య శిబిరం

**యాడికి అక్టోబరు 24 సూర్య న్యూస్** మండలంలోని రాయల చెరువు లయన్స్ అండ్ లియో క్లబ్ ఆధ్వర్యంలో గురువారం క్లబ్ కార్యాలయంలో ఉచిత కంటి మెగా వైద్య



శిబిరం నిర్వహించారు.ముందుగా కార్యక్రమాన్ని క్లబ్ అధ్యక్షులు చల్లా సూర్యనారాయణ జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. బెంగళూరు శంకర్ కంటి ఆసుపత్రి వైద్య బృందం సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 108 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించి తగు మందులు అందజేశారు.ఈ కార్యక్రమంలో హెూటల్ నాగేంద్ర భోజన వసతి కల్పించారు. ఇంకా సత్యనారాయణ, రవికుమార్ రెడ్డి, వికాస్ రామకృష్ణ,శేషా ఆనంద రెడ్డి, కుల శేఖర్ నాయుడు, అల్లా బకాస్, మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరిబాయ్ బాలికల వసతి గృహం నందు....

# బాల్య వివాహాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం

**బుక్కరాయసముద్రం అక్టోబర్ 24 సూర్య న్యూస్** బుక్కరాయసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ఉన్న కస్తూరిబాయి బాలికల వసతి గృహము నందు బాల్య వివాహాల పైన ప్రత్యేక అవగాహన కార్యక్రమము మరియు గర్భస్థ లింగ నిర్ధారణ నియంత్రణ చట్టం పైన, మరియు అయోడైజ్డ్ ఉప్పు పైనలి ఈ మూడు కార్యక్రమాల గురించి డాక్టర్ కీర్తి అధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాల చేయటం వల్ల ఎన్నో అనర్ధాలు కలుగుతాయి అన్నారు 18 సంవత్సరాలు పూర్తి అయ్యేవరకు వివాహాలు చేయకూడదని, అలాగే పిల్లలు స్వశక్తి మీద ఏదో ఒక ఉపాధిని సంపాదించిన తర్వాత వివాహాలు చేసుకోవడం మంచిదని తెలియజేశారు. బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల వెంటనే గర్భవతి అవ్వడం వల్ల అంగవైకల్యంతో పిల్లలు పుట్టే అవకాశం కూడా ఉందని తెలియజేశారు. అలాగే గర్భసంచి దానికి సంబంధించిన అవయవాలు ఎదుగుదల కూడా సరిగ్గా ఉండదని తెలియజేశారు. అలాగే గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం పైన పిల్లలకు ప్రత్యేకంగా అవగాహన కల్పించడం జరిగింది.





ఆడపిల్ల పుట్టడానికి తల్లి బాధ్యతరాలు కాదని తండ్రికి సంబంధించిన ఎక్స్ , వై, క్రోమోజోముల మీద ఆధారపడి ఉంటుందని తెలియజేశారు. గర్భస్థ పిండం స్త్రీ అని తెలియగానే గర్భిణీ స్త్రీ హత్యకు పాల్పడుతూ ,తమకే కాక సమాజానికి కూడా ఎందరో ద్రోహం చేస్తున్నారు. పుట్టబోయే శిశువు ఆడ అయినా, మగ అయినా, అందుకు కారణం మగవారే వైద్య పరంగా ఇది నిజం అని తెలియజేశారు. ఆడపిల్ల అని తెలియగానే గర్భస్రావం చేయించుకుంటున్న వారి సమాచారం ఈ 9849902397 నంబర్ కు తెలియజేయండి వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని మరియు వారికి తగిన పారితోషి కం ఇవ్వబడుతుందని తెలియజేశారు. అలాగే మనం రోజు తినే ఆహారంలో అయోడిన్ ఉన్న ఉప్పు తప్పక ఒక భాగం కావాలని తెలియజేశారు. అయోడిన్ లోపం వల్ల శరీరం నందు హార్మోన్ల సమతుల్యత లోపించి అధిక వత్తుడులతో మానసిక ఆరోగ్య లోపించడం, థైరాయిడ్ గ్రంధి వాపు మరియు పిల్లలకు చురుకుదనం తగ్గుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల సామాజిక ఆరోగ్య అధికారి మోహన్ రావు , కేజీబీవీ ప్రిన్సిపల్ నాగవేణి, హెల్త్ ఎడ్యుకేటర్ ఫాతిమా, హెల్త్ హెల్త్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ శాస్త్రి, హెల్త్ అసిస్టెంట్ ధనుంజయ, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ జయంతి, సచివాలయ మహిళ ఆరోగ్య కార్యకర్త అంజనమ్మ, కేజీబివి మహిళా ఆరోగ్య కార్యకర్త లక్ష్మి, మహిళ ఉపాధ్యాయులు,మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెద్ద పేటలో పర్యటించిన

# మండల అధికారులు

**యాడికి అక్టోబర్ 24 సూర్య న్యూస్** పెద్ద పేట గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ, పైప్ లైన్ లీకేజీ, సమస్యలు ఉండడంతో అధికారులతో కలిసి తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్





గొర్తి రుద్రమ నాయుడు పరిశీలించారు. గ్రామంలో ని ఆంజనేయస్వామి కాలనీలో గత ఆరునెలలుగ పైప్ లైన్ లీకేజీ సమస్యను పంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడంతో పైప్ లైన్ నుండి నీరు వృధాగా పోతుండడంతో సమస్యను అధికారుల దృష్టికి తీసుకొని పోగా ఎండిఓ వీర రాజు, ఈ ఓ ఆర్ డి, శశికళ, సచివాలయం టెక్నికల్ అసిస్టెంట్ ఫెమినా పరిశీలించి రెండు రోజులలో సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. పీర్ల చావిడి వద్ద గల రోడ్డుపై మురికి నీరు ప్రవహించు చుండగా సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఎస్సీ కాలనీ వద్ద ఆర్ అండ్ బి రోడ్డుపై వర్షం వచ్చినప్పుడు నీళ్లు నిల్వ ఉండడంతో పరిష్కారంగా డ్రైనేజీ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, ఎండిఓ వీర రాజు, ఈఓ ఆర్ డి శశికళ, సచివాలయం టెక్నికల్ అసిస్టెంట్ ఫెమినా తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవ సోదరులు ప్రపంచ శాంతికి కోసం ప్రార్ధించాలి

**అంతర్జాతీయ వర్తమానికులు రవికుమార్**

**గోపాలపురంఅక్టోబర్ 24 సూర్య న్యూస్:** ప్రపంచ శాంతి కోసం, అన్యమతస్తులను గౌరవిస్తూ, విరిగి నలిగిన మనసుతో దేవుని ని ఆరాధించాలని, అంతర్జాతీయ వర్తమానికులు డాక్టర్ రవికుమార్



అన్నారు. గురువారం బేతేలు ప్రార్ధన మందిరంలోముగిసిన ఉపవాస పండుగలలో రెవ అంతర్జాతీయ వర్తమానికులు డాక్టర్. రవికుమార్ మాట్లాడుతూ క్రైస్తవులు దేశం కొరకు ఈ కడవరి దినాలలో ప్రార్థించే వారుగా ఉండాలని రవికుమార్ అన్నారు ఇటీవల బేతేలు ప్రార్ధన సహవాస%శీ%, ,పాస్టర్ టి. గాబ్రియల్అధ్యక్షతన జరిగిన ఉపవాస ఉజ్జీవ పండుగలకు ముఖ్యఅతిథిగా పాల్గొని ఉపవాస కూడికలు ఆరు దినములు పనిచేసే ఏడవ రోజు ఉపవాసం ఉండిన మనిషి ఎంతో ఆరోగ్యవంతంగా ఉంటాడని మానసిక ఉల్లాసం ఆధ్యాత్మికమైన జీవం కలిగి ఉండాలని అన్నారు.రెవ చిన్ని సవరపు మాట్లాడుతూ అంతర్జాతీయంగా వాడబడుతున్న చాలామంది సంగీత దర్శకులు,ఆరాధికులు, వర్తమానికులు, కాపరులుగోపాలపురం బేతేలు సంఘములో బలపడిన వారేనని అందులో నేను కూడా ఒకడినని, యువతను ఓ గొప్ప సాక్ష్యము తో వర్తమానం చెప్పి ఉత్తేజపరిచారు.రవిచంద్ర సంగీతములో అంతర్జాతీయ సంగీత బృందం యువతను ఆకట్టుకునే విధంగా ఉర్రూతలు ఊగి బేతేలు యూత్ అద్భుతమైన బృందగానములు, ఆనంద ఉత్సాహములతో ఆలపించారు.ఆధ్యాత్మిక (యానం ) నుండి ఉభయగోదావరి జిల్లాల సంగీత కళాకారులు, తెనాలి నుండి దేశవ్యాప్తంగా, ఏసుక్రీస్తు ప్రవచనాలను,అందిస్తూ విప్లవాత్మకంగా సవాల్ తో కూడిన సందేశములను యేసు నామము ను ఘనపరిచారు.శాంతి వర్ధన్ ఉపవాస కూడిక మహాసభలో ప్రత్యేకత ఆకర్షణగా ఉన్నారు.ఈ ఉపవాస కూడికల లో పాల్గొన్న సహెూదరులు, ముప్పిడి నాగేశ్వరరావు (ఏసన్న ) జోసెఫ్ స్వర్ణన్నా శ్రీకాంత్ కిషోర్ ఫ్రాన్సిస్ పాల్, పెద్దలు దైవ సేవకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలల్లో కార్యాలయం సిబ్బంది

# గ్రూప్ అడ్మిల్ ఏర్పాటు చేయాలి

**దేవరపల్లి అక్టోబర్ 25 సూర్య న్యూస్** దేవరపల్లి లో గ్రూప్ అడమ్ల్ విలేకరులు అవ్వడం మూలాన తనుకు అనుకూలంగా ఉన్న విలేకరుల పేర్లు వచ్చి మిగతా వరకు వార్త అందకుండా చేస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయంలో కూడా గ్రూప్ అడ్మిన్ లు ప్రభుత్వ కార్యాలయం సంబంధించిన సిబ్బందితోటే గ్రూప్ అడ్మిన్ లు ఏర్పాటు చేయాలి కోరుకుంటున్నారు.

## గుమ్మళ్ళ దొడ్డి - అస్సాగో ఇథనాయిల్ ఇండస్ట్రీస్

# సమస్య పరిష్కారం కోసం ప్రత్యేక కమిటీ

**కలెక్టర్ ఛాంబర్ లో పరిశ్రమలు, పర్యావరణ శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం**

**రాజమహేంద్రవరం (సిటీ) అక్టోబర్ 24 సూర్య న్యూస్:** అస్సాగో ఇండస్ట్రీ సమస్య పరిష్కారం కోసం " సమస్య పరిష్కార కమిటీ" ని ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు.



గురువారం సాయం త్రం కలెక్టర్ ఛాంబర్ లో పరిశ్ర మలు, పర్యావరణ శాఖల అధికారులతో కలెక్టర్ సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, గుమ్మళ్ళ దొడ్డి – అస్సాగో ఇథనాయిల్ ఇండ స్ట్రీస్ ద్వారా ఉత్పన్నం అయిన సమస్య పరిష్కారం కోసం ప్రత్యేక కమిటీ సారించి సమస్య పరిష్కారం దిశగా అడుగులు వేయడం జరుగుతోందనీ పేర్కొన్నారు.ఇందు కోసం సమన్వయ శాఖల అధికారులు, గ్రామస్తులు, అస్సాగో పరిశ్రమ ప్రతినిధులతో కూడి"సమస్య పరిష్కార కమిటీ" ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అధికారుల కమిటి లో రెవిన్యూ ,పరిశ్రమలు, పర్యావరణ. తదితర శాఖల అధికారులను నియమించనున్నట్లు తెలిపారు.కమిటి సభ్యులు పరిశ్రమ లో కాలుష్య ప్రభావం, స్థానిక యువతకి ఉపాధి అవకాశాలు, గ్రామస్తులు పేర్కొన్న అభ్యంతరాలు పై అధ్యయనం చెయ్యడం జరుగుతుందని పేర్కొన్నారు. గురువారం అధికారులతో కూడిన బృందం క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సమావేశం లో రాజమండ్రీ ఆర్డీఓ ఆర్ కృష్ణ నాయక్, జిల్లా పరిశ్రమల అధికారి శ్రీవనిధర్ రామన్ , ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎమ్ బి ఎస్ శంకర రావు , ఇండస్ట్రీస్ ప్రమోషనల్ అధికారి ప్రదీప్ కుమార్ లు పాల్గొన్నారు.

## ఎల్లార్తి దర్గాలో ప్రత్యేక ఫాతెహాలు

**హెూళగుంద అక్టోబర్ 24 సూర్య న్యూస్:** మండలంలోని ఎల్లార్తి గ్రామంలో వెలిసిన షేక్షావలి, షాషావలి దర్గాలను గురువారం భక్తులు దర్శించుకుని భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ఫాతెహాలు సమర్పించారు.దర్గాలో మొక్కులు చెల్లించుకోవడానికి జిల్లా నుంచే కాకుండా కర్ణాటక, తెలంగాణ




తదితర దూర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు. అలాగే మండల కేంద్రంలోని సాయిబన్న, చిణిగితాతా దర్గాలు, షిర్డి సాయిబాబా ఆలయాలను భక్తులు దర్శించుకున్నారు.దర్గా నిర్వాహకులు అన్నదానం ఏర్పాటు చేశారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి

**జిల్లా అధ్యక్షులు వై.మధుసూదన్ రెడ్డి**

**మధుసూదన్ రెడ్డిని సన్మానించిన రైతు సంఘం రాష్ట్ర నాయకులు తిమ్మారెడ్డి**

**గుంతకల్లు అక్టోబర్ 24 సూర్య న్యూస్ :** అనంతపురం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నియోజవర్గాల సమీక్ష సమావేశంలో భాగంగా గురువారం జిల్లా అధ్యక్షులు వై.మధుసూదన్ రెడ్డి,అనంతపురం జిల్లా ఇన్చార్జి టి. వెంకట నరసింహులు రాకతో గుంతకల్లు పట్టణంలోని రైతు సంఘం రాష్ట్ర సీనియర్ నాయకులు ముసల రెడ్డి తిమ్మారెడ్డి పట్టణంలోని తన కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నామని తిమ్మారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పాత్రికేయుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు వై.మధుసూదన్ రెడ్డి మాట్లాడారు. కేంద్రంలో త్వరలోనే రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే సూచనలు కనిపిస్తున్నాయన్నారు. దేశాన్ని తిరిగి అభివృద్ధి బాటలో నడిపించాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేస్తున్నాయన్నారు. దేశానికి స్వాతంత్రం తీసుకురావడం



కోసం పుట్టిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. ప్రజా సమస్యల పట్ల నిబద్ధతతో పోరాటం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని ప్రతిపక్ష పార్టీగా ప్రజలు గుర్తిస్తున్నారన్నారు.షర్మిలా రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలపడుతుందనే పూర్తి నమ్మకం ఉందన్నారు. రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన జిల్లా అనంతపురం జిల్లా అని, జిల్లాలో ఎన్నో ప్రధాన సమస్యలు ఉన్నాయన్నారు. గతంలో గత ప్రభుత్వాలు సమస్యల పరిష్కారానికి ఎలాంటి చర్యలు చేపట్ట లేదన్నారు. వాటి పరిష్కారానికి జిల్లా పార్టీ పోరాటం చేస్తుందన్నారు. పార్టీ బలోపేతానికి సమీక్ష సమావేశంలో భాగంగా రాయదుర్గం, కళ్యాణదుర్గం, గుంతకల్లు నియోజకవర్గంలో పర్యటించడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రామచంద్ర ,గౌస్, ఇంజేటి రామారెడ్డి ,గులఫరోష్ జిలాన్ తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత కచ్చితత్వంతో జాతీయ పశు గణన

### ఈ నెల 25వ తేదీన ప్రారంభంకానున్న సర్వే

### జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా

**ఎన్టీఆర్ బ్యూరో అక్టోబర్ 24 సూర్య న్యూస్** ఈ నెల 25వ తేదీ శుక్రవారం నుంచి 21వ జాతీయ పశు గణన ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని.. అత్యంత కచ్చితత్వంతో గణాంకాల నమోదుకు అధికారులు సిబ్బందికి ఆదేశాలిచ్చినట్లు జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా నిధిమీనా తెలిపారు.గురువారం ఇన్‌ఛార్జ్ కలెక్టర్ నిధి మీనా విజయవాడలోని జేసీ క్యాంపు కార్యాలయంలో పశు గణన వాల్‌పోస్టర్లు నియమావళి పుస్తకాలను ఆవిష్కరించడంతో పాటు గణనకర్తలకు ట్రావెలింగ్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిధి మీనా మాట్లాడుతూ నాలుగు నెలల పాటు పశుగణన నిర్వహించడం జరుగుతుందని ఇందుకోసం 241 మంది పశుగణనకర్తలు 47 మంది పర్యవేక్షకులను నియమించినట్లు తెలిపారు. ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక గణనకర్తను కేటాయించామని 20 మండలాలు పట్టణ ప్రాంతాల్లో పశు గణన జరుగుతుందన్నారు. ఎన్టీఆర్ జిల్లాలోని 7,02,900 కుటుంబాలను సర్వేచేసి గేదెలు ఆవులు కోళ్లు గొర్రెలు మేకలు ఇలా 16 రకాల పశువులు జీవాల సంఖ్యను లెక్కించి యాప్‌లో నమోదు చేయనున్నట్లు వివరించారు. పశు గణన ఆధారంగా నిధులతో పాటు వ్యాధినిరోధక టీకాలు నట్టల వ్యాధి నివారణ మందులు వంటివి సరఫరా అవుతాయని ఈ నేపథ్యంలో పాడిరైతులు గణనకర్తలకు కచ్చితమైన వివరాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో ఎన్‌టీఆర్ జిల్లా పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు ఎం.హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.



# పార్టీ విజయానికి కార్యకర్తలే కీలకం : బండారు

### కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలి

**కొత్తపేట అక్టోబర్ 24 సూర్య న్యూస్** పార్టీ విజయానికి కార్యకర్తలే కీలకమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.కొత్తపేటలోని బండారు బులిసత్యం చంద్రావతి కాపు కళ్యాణ మండపంలో జరిగిన తెలుగుదేశం,జనసేన,భాజపా పార్టీల కూటమి విస్తృత స్థాయి సమావేశంలో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి,ఉభయ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్,నియోజకవర్గం పరిశీలకులు వాసిరెడ్డి రాంబాబు ,రెడ్డి అనంతకుమారి,జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ లతో కలసి సత్యానందరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ పార్టీ అధికారంలోకి రాక మునుపు జరిగిన పట్టభద్రుల ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు ఘన విజయాన్ని సాధించారని గుర్తు చేశారు.అదే స్ఫూర్తితో ముందుకు సాగి కార్యకర్తలు కూటమికి ఘన విజయాన్ని అందించారని తెలిపారు.అదే స్ఫూర్తితో పనిచేసి తెలుగుదేశం జనసేన,భాజపా కూటమి అభ్యర్థిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో వస్తున్న పేరాబత్తుల రాజశేఖర్ విజయం కోసం కూటమి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర భవిష్యత్తు కోసం అసెంబ్లీ ఎన్నికల్లో అండగా నిలిచిన వారిలో పట్టభద్రులు ఉన్నారని మరలా తమ కోసం ప్రత్యేకంగా వచ్చిన ఈ పట్టభద్రుల ఎన్నికలలో ఉభయ గోదావరి జిల్లా అభ్యర్థికి పేరాబత్తుల రాజశేఖర్ కు మద్దతు ఇవ్వాలని సత్యానందరావు కోరారు.ఈ కార్యక్రమంలో బూసి జయలక్ష్మి భాస్కరరావు,కంఠంశెట్టి శ్రీనివాస్,అయినవిల్లి సత్తిబాబు, పాలూరి సత్యానందం,ముత్యాల బాబ్జి,గుత్తుల పట్టాభి రామయ్య, మెర్ల గోపాల స్వామి, కంఠంశెట్టి చంటి, తోట స్వామి, సూరపారెడ్డి సత్య మరియు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



### దీపావళి పండుగ సందర్భంగా టపాసుల విక్రయదారులకు

# నిబంధనలు తప్పనిసరి – ఎస్సై బాల నరసింహులు

**హొళగుంద అక్టోబర్ 24 సూర్య న్యూస్:** మండలంలో దీపావళి పండుగ సందర్భంగా బాణాలను విక్రయించే వారు తప్పనిసరిగా నిబంధనలకు లోబడి పర్మిషన్లను తీసుకోవాలని ఎస్ఐ బాల నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాణాల షాపుల యజమానులు నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే టపాసుల విక్రయం కోసం తప్పనిసరిగా ఫైర్ సిబ్బంది సూచించే నియమ నిబంధనలకు లోబడి పర్మిషన్లను తీసుకొని టపాసులను విక్రయించాలని సూచించారు. అలాగే టపాసులను జనావాసాలకు దూరంగా ఉంచి విక్రయించాలని, పండుగ సందర్భంగా టపాసులను కాల్చే ప్రజలు మహిళలు చిన్నారులు సైతం వాళ్ళు జాగ్రత్తలను పాటించి గడ్డివాములకు, పూరి గుడిసెలకు దూరంగా మరియు ఇతర జాగ్రత్తలు పాటించి టపాసులను కాల్చాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

### ప్రధాన జంక్షన్ లలో ట్రాఫిక్ నియంత్రణకు

# చర్యలు తీసుకోండి

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులకు ఆదేశాలు**

**విజయవాడ అక్టోబర్ 24 సూర్య న్యూస్** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర గురువారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల తమ చాంబర్లో ట్రాఫిక్



పోలీస్ అధికారులతో ట్రాఫిక్ సంబంధించిన అంశాలపై సమావేశం నిర్వహించారు. విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న ప్రధాన జంక్షన్ల వద్ద, ట్రాఫిక్ నియంత్రణకు మరియు ఇతర ట్రాఫిక్ సమస్యలను పోలీస్ అధికారులు కమిషనర్ కి వివరించగా, విజయవాడ నగరపాలక సంస్థ ఎల్లప్పుడూ సహకారం అందిస్తుందని, ట్రాఫిక్ నియంత్రణకు, ప్రజల శ్రేయస్సు కొరకు విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఎటువంటి అంశాలు ఉన్న దానికి అనుగుణంగా చర్యలు తీసుకుంటామని కమిషనర్ అన్నారు. ట్రాఫిక్ పోలీస్ వారు వివరించిన సమస్యను విజయవాడ నగర పాలక సంస్థ అధికారులు పరిశీలించి దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో ట్రాఫిక్ ఏ డి సి పి ప్రసన్నకుమార్, పోలీసు ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వరరావు, బాల మురళీకృష్ణ, రమేష్, చీఫ్ సిటీ ప్లానర్ జి వి జి ఎస్ వి ప్రసాద్, చీఫ్ ఇంజనీర్ శ్రీనాథ్ రెడ్డి, సూపరిండెంటింగ్ ఇంజనీర్స్ పి సత్యనారాయణ, పి సత్యకుమారి, తదితరులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలి

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు/ గోనెగండ్ల అక్టోబర్ 24 సూర్య న్యూస్ :** మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరంగా,నాణ్యతతో మధ్యాహ్న భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా







ఉపాధ్యాయులను ఆదేశించారు.గురువారం గోనెగండ్ల మండలం కుర్నూరు గ్రామంలో గ్రామ సచివాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కోసం తయారు చేస్తున్న మధ్యాహ్న భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు..అన్నం రుచి చూసి, మరింత ఉడికించాలని కలెక్టర్ వంట సిబ్బందికి సూచించారు.. మెనూ ప్రకారమే విద్యార్థులకు భోజనం అందజేస్తున్నారా? లేదా? ఈ రోజు మెనూ ప్రకారం ఏం చేశారని కలెక్టర్ వంట సిబ్బందిని ఆరా తీశారు. సాంబారు అన్నం, గుడ్డు చేశామని వారు సమాధానమిచ్చారు. అనంతరం తరగతి గదులను పరిశీలించారు.. 10వ తరగతిలో విద్యార్థుల సంఖ్య ఎందుకు ఇంత తక్కువగా ఉందని కలెక్టర్ ప్రధానోపాధ్యాయుడిని ప్రశ్నించారు.. డ్రాపౌట్ అయ్యారని, అందుకే పాఠశాలకు రాలేదని హెడ్మాస్టర్ తెలిపారు.. డ్రాపౌట్ అయిన విద్యార్థులను మోటివేట్ చేసి పాఠశాలకు తీసుకుని రావాలని కలెక్టర్ ప్రధాన ఉపాధ్యాయుడిని ఆదేశించారు.. ఆర్వో ప్లాంట్ ను సంబంధిత ఏజెన్సీ లతో త్వరితగతిన మరమ్మతు చేయించా లని కలెక్టర్ ప్రధాన ఉపాధ్యాయుడిని అదేశించారు. అదే విధంగా పాఠశాలలోని ఆర్ఓ ప్లాంట్, బోర్ వెల్స్ నీటి పరీక్షల ను చేయించాలని కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు..

**గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

కుర్నూరు గ్రామ సచివాలయాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు.గ్రామ సచివాలయం ద్వారా మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ సచివాలయ సిబ్బందిని ఆదేశించారు.అటెండెన్స్ రిజిస్టర్, మూవ్మెంట్ రిజిస్టర్ లను పరిశీలిస్తూ, ఎవరెవరు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారని వివరాలను సచివాలయం సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.గ్రీవెన్స్ రిజిస్టర్ ను పరిశీలిస్తూ ప్రతి రోజూ ఎక్కువగా ఎలాంటి సర్వీస్ కావాలని అప్లికేషన్ లు వస్తున్నాయి అని కలెక్టర్ డిజిటల్ అసిస్టెంట్ ను ఆరా తీశారు?? కాస్ట్ సర్టిఫికెట్, ఇన్కమ్ సర్టిఫికెట్ ల కొరకు దరఖాస్తులు ఎక్కువగా వస్తాయని డిజిటల్ అసిస్టెంట్ కలెక్టర్ కి వివరించారు..నిర్దేశిత గడువులోపు ప్రజలకు సేవలు అందించాలని కలెక్టర్ సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, గోనెగండ్ల ఎమ్మార్వో కుమారస్వామి, ఎంపీడీవో మణి మంజరి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

# ఎంజిఎన్ఆర్ఇజిఎస్ సామాజిక తనిఖీ

**గోపాలపురం అక్టోబర్ 24 సూర్య న్యూస్:** 2024,25, సంవత్సరానికి సంబంధించి సామాజిక తనిఖీ ఎంజి ఎన్ఆర్ఈజీఎస్,2024,025, సంవత్సరానికి సామాజిక తనిఖీ నిర్వహించనున్నట్లు, ఏపీవో రమణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల26, శనివారం ఉదయం 10 గంటలకు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 16వ విడత, సామాజిక తనిఖీ ప్రజావేదిక, నిర్వహించనున్నట్లు ఏపీవో రమణ తెలిపారు.

# జిల్లా విద్యాశాఖ అధికారిగా ఎస్ శామ్యూల్ పాల్



**కర్నూలు బ్యూరో అక్టోబర్ 24 సూర్య న్యూస్:** కర్నూలు జిల్లా నూతన విద్యాశాఖ అధికారిగా ఎస్ శామ్యూల్ పాల్ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.ఈ నేపథ్యంలో ప్రస్తుతం కర్నూలు జిల్లా డీఈవో కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్గా పనిచేస్తున్న ఎస్ శామ్యూల్ పాల్ను ప్రభుత్వం నూతన జిల్లా విద్యాశాఖ అధికారిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయటంతో విద్యాశాఖ అధికారులు హర్షం వ్యక్తం చేశారు.

### బాణాసంచా షాపుల అనుమతులు,జాగ్రత్తలు గురించి

# RDO కార్యాలయం నందు సమీక్ష సమావేశం

**కొత్తపేట అక్టోబర్ 24 సూర్య న్యూస్ :** దీపావళి పండుగ సందర్భంగా డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట డివిజన్ పరిధిలో గురువారం రెవెన్యూ



డివిజనల్ కార్యాలయం, కొత్తపేట నందు శ్రీయుత రెవెన్యూ డివిజనల్ అధికారి, కొత్తపేట వారు డివిజన్ లోని అందరూ తహశీల్దార్లు, స్టేషన్ హౌస్ ఆఫీసర్లు, అగ్నిమాపక అధికార్లు, లేబర్ డిపార్ట్మెంట్ అధికార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.రాబోవు దీపావళి పండుగ సందర్భంగా తాత్కాలికంగా బాణసంచా దూకణదారులు తమ షాపుల వద్ద తగు జాగ్రత్తలు తీసుకోవలెనని, మండల త్రిసభ్య కమిటీ సభ్యులు గుర్తించిన ప్రదేశములలో మాత్రమే అమ్మకములు చేయవలెనని సూచనలు చేశారు.మండల స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు వారి సంబందిత మండలాలలో ఎటువంటి అనధికార నిల్వలు లేకుండా,ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవలెనని రెవెన్యూ డివిజనల్ అధికారి, కొత్తపేట వారు ఆదేశించియున్నారు.

### విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న

# కూటమి ప్రభుత్వం

**తల్లికి వందనం (అమ్మఒడి),ఫీజు రీయంబర్స్మెంట్ లు ఏమయ్యాయి..?**

**పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడొద్దు - ఆలూరు ఎమ్మెల్యే బి.విరుపాక్షి**



**కర్నూలు బ్యూరో అక్టోబర్ 24 సూర్య న్యూస్:** నాడు విప్లవాత్మక మార్పులతో కలకళలాడిన సర్కారు బడులు నేడు కూటమి ప్రభుత్వ పాలనలో మసక బారుతున్నాయని వైఎస్ఆర్ సిపి ఆలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి పేర్కొన్నారు.జగన్ పాలనలో నాడు–నేడు, ఇంగ్లీష్ మీడియం,ఐబీవైపు అడుగులు,సబ్జెక్టు టీచర్ల కాన్సెప్ట్, తరగతి గదుల్లో 6వ తరగతి నుంచి ఇంటరాక్టివ్ ఫ్లాట్ పానల్స్, 8వ తరగతి వచ్చే సరికే ట్యాబుల పంపిణీ, విద్యాకానుక, రోజుకో మెనూ తో గోరుముద్ద ఇలా పేద పిల్లల తలరాతలను మార్చే చదువులను అందించడానికి ఎన్నో కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేశారన్నారు. నాడు నేడుతో కార్పొరేట్ కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పరచడం జరిగిందని,డిజిటల్ క్లాస్ రూమ్స్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అయితే కూటమి పాలనలో ప్రభుత్వ పాఠశాలల నిర్వహణఅధ్వాన్నంగా మారుతోందన్నారు.జగన్ హయాంలోని విద్యా పథకాలను ప్రస్తుత ప్రభుత్వం ఒకొక్కటిగా రద్దు చేస్తూ వస్తున్నారన్నారు.పలుచోట్ల తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలలకు పంపడం మానేస్తున్నారని, ఫలితంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిందన్నారు. జగన్ పాలనలో ప్రయివేట్ పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలల్లోకి ప్రవేశాలు అధికంగా జరిగాయని ఆయన గుర్తు చేశారు. మధ్యాహ్న భోజనంలో రుచి, శుచీ మాయమవుతోందన్నారు. ఉపాధ్యాయుల సర్దుబాటు తూతూమంత్రంగా ఉండడంతో బోధన అస్తవ్యస్తమైందన్నారు. ప్రభుత్వ పాఠశా లల నిర్వహణకు అరకొర నిధులను మాత్రమే ఈ ప్రభుత్వం మంజూరు చేస్తోందన్నారు.

**విద్యా పథకాలు తల్లికి వందనం అందకపోవడంపై విద్యార్థుల్లో ఆందోళన..** పిల్లలు, తల్లులను పచ్చిగా కూటమి ప్రభుత్వం మోసం చేస్తోందని, అది తల్లికి వందనం కాదని పిల్లలు, తల్లులకు పంగనామం అన్నట్లుగా వ్యవహరిస్తోందని ఆయన దుయ్యబట్టారు. ప్రజలందరినీ వంచనకు గురి చేస్తోందన్నారు. నీకు పదిహేను, నీకు పదిహేను, నీకు పదిహేను...ఇంట్లో ఒక్కో పిల్లాడిని చూపిస్తూ...కూటమి ప్రభుత్వం రాగానే..ఇలా అందరికీ రూ.15 వేలు చొప్పున ఎందరో పిల్లలు ఉంటే అంత మందికి కలిపి ఇస్తామని ఆర్భాటంగా ప్రకటించి ఇప్పటి వరకూ ఇవ్వకపోవడం ఏంటని ఆయన ప్రశించారు. పెండింగ్లో ఉన్న విద్యార్థుల ఫీజు బకాయిలను కూటమి ప్రభుత్వం త్వరగా చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.కళాశాల ఫీజు,హాస్టల్, మెస్ ఫీజులు చెల్లించలేక విద్యార్థులు సతమతమవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఫీజులు కట్టాలని ఇప్పటికే కొన్ని కళాశాలలు విద్యార్థులను వేధిస్తున్నాయన్నారు. అదే ముఖ్యమంత్రిగా జగన్ ఉండి ఉంటే సక్రమంగా అమ్మఒడి అందేదని, క్వార్టర్ ముగియ గానే ఫీజు రీయంబర్స్ మెంట్ ,వసతి దీవెన, విద్యాదీవెన లకు డబ్బులను నేరుగా తల్లుల ఖాతాల్లో వేసేవారని అటు విద్యార్థులు, ఇటు తల్లిదండ్రులుబాహాటంగానేచెప్పుకుంటున్నారన్నారు. తిరోగమన నిర్ణయాలతో ప్రభుత్వ బడులను మళ్లీ మొదటికే తీసుకెళ్తున్నట్లుగా ఉంది ప్రభుత్వ పాఠశాలల్లో కొన్ని పథకాల రద్దుతో పేదపిల్లలనాణ్యమైనవిద్యకుగండికొడుతున్నారన్నారు. సీఎంగా చంద్రబాబు, విద్యాశాఖ మంత్రిగా లోకేశ్ తిరోగమన నిర్ణయాలతో ప్రభుత్వ స్కూళ్లను మళ్లీ మొదటికే తీసుకెళ్తున్నారని ఆరోపించారు.మీ ఇళ్లల్లో పిల్లలకు అత్యుత్తమ చదువులు అందించాలను కుంటారు కానీ, గవర్నమెంటు స్కూలు పిల్లల విషయంలో వివక్ష ఎందుకు? అని ప్రశ్నించారు.గవర్నమెంటు స్కూళ్లలో ఇంగ్లిషు మీడియంను వ్యతిరేకిస్తూ కోర్టులకు వెళ్లి అడ్డుకున్న తీరును ఇప్పటికీ ప్రజలు మరిచిపోలేరని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి వివరించారు.

### కర్నూలు మార్కెట్ యార్డులో ఉల్లి రైతుల సమస్యలను

# పరిశీలించి పరిష్కరిస్తాం: జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు/ గోనెగండ్ల అక్టోబర్ 24 సూర్య న్యూస్** కర్నూలు మార్కెట్ యార్డ్ లో ఉల్లి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించి, వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా రైతులకు హామీ ఇచ్చారు.గురువారం గోనెగండ్ల మండలం కుర్నూరు గ్రామ పొలాల్లో ఉల్లి పంటను గ్రేడింగ్ చేస్తున్న రైతులతో కలెక్టర్ సంభాషించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఉల్లి పంట గ్రేడింగ్ చేస్తున్న రైతు గోకారితో మాట్లాడుతూ ఎన్ని ఎకరాలలో ఉల్లిపంట సాగు చేస్తున్నారు..? ఒక ఎకరాకు ఎంత పెట్టుబడి అవుతుంది? ఎకరాకు ఎన్ని క్వింటాళ్ల దిగుబడి వస్తుంది..? అని ఆరా తీశారు..ఎకరానికి లక్ష రూపాయల వరకు పెట్టుబడి అవుతుందని, దాదాపు 90 నుండి 100 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని రైతు తెలిపారు.పంటకు మంచి ధర వచ్చే వరకు నిల్వ ఉంచేందుకు వీలవుతుందా అని కలెక్టర్ రైతులను అడిగారు. ఎర్ర ఉల్లిగడ్డలు కాబట్టి వారానికి



మించి నిల్వ ఉంచితే కుళ్లిపోతాయని, అందుకే వెంటనే అమ్మతామని రైతులు వివరించారు.ఉల్లి పంట.విక్రయాల గురించి కలెక్టర్ రైతులను ఆరా తీశారు. తాడేపల్లిగూడెంకు తీసుకెళ్తామని, అక్కడ తమ ఎదురుగానే వేలం పాడి ధరను నిర్ణయించడం వల్ల తమకు అనుకూలంగా ఉంటుందని, కర్నూలు మార్కెట్ యార్డ్ లో ఎంత మేరకు ధర ఇస్తున్నారు అని చివరి వరకూ తెలియడం లేదని రైతులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు.ఈ అంశాన్ని పరిశీలించి, రైతులకు అనుకూలంగా ఉండేలా తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ రైతులకు హామీ ఇచ్చారు.కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి,అధికారులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## గ్రామ సభలతో ప్రజల,రైతుల సమస్యలు పరిష్కారం

**హొళగుంద అక్టోబర్ 24 సూర్య న్యూస్:** మండలంలోని ప్రజల రైతుల సమస్యలను పరిష్కరించటం కోసమే ప్రభుత్వం గ్రామ సభలను ఏర్పాటు చేసిందని తాసిల్దారు కే సతీష్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని నాగరికన్వి గ్రామంలో ఏర్పాటుచేసిన గ్రామసభ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ భూ రీ సర్వేలో ఏవైనా తప్పులు దొర్లి ఉంటే అలాంటి వాటిని గ్రామ సభలలో ప్రజలు రైతులు సరిదిద్దుకోవచ్చని సూచించారు అలాగే మార్పులు చేర్పుల గురించి కూడా గ్రామసభలలో వినతులను అందించి సదరు వీఆర్వో ద్వారా విచారణ చేయించి వాటిని ప్రజలు రైతులు సరి చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీటి. నిజాముద్దీన్, రీ సర్వే డ్యూటీ ముకుందరావు వీఆర్వోలు సురంజినేయ ,ప్రహల్లాద, నాగరాజు, సచివాలయ సర్వేయర్లు ,సిబ్బంది, తెదేపా నాయకులు గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం ఏర్పాటు



**కొవ్వూరు అక్టోబర్ 24 సూర్య న్యూస్** : రక్తదానం చేయడం వల్ల నిండు ప్రాణాలను రక్షించుకోగలరని కొవ్వూరు డీఎస్పీ దేవకుమార్ అన్నారు పోలీస్ అమరవీరుల సంస్కరణ వారోత్సవాల సందర్భంగా కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు సుమారు వంద మంది రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తాన్ని ఇచ్చారు రక్తదానం చేయడం వల్ల ఎందరో ప్రాణాలను కాపాడవచ్చని దేవకుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## పచ్చని పల్లెల మధ్యలో వాయుకాలుష్యం, నీటికాలుష్యం, వెదజల్లుతూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న అస్సాగో ఇథనాల్ పరిశ్రమ

### సముద్రతీరప్రాంతానికి తరలించే వరకు ప్రజాఉద్యమం ఆగదు

### ఉద్యమకారులు పాటంశెట్టి శ్రీదేవి సూర్యచంద్ర మరియు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరోతి శివగణేష్

**తూర్పుగోదావరి /గోకవరం అక్టోబర్ 24 సూర్య న్యూస్:** గుమ్మళ్ళదొడ్డి గ్రామంలో అస్సాగో ఇథనాల్ పరిశ్రమ నుండి భరించరాని దుర్వాసనతో వస్తున్న కాలుష్యం పీల్చడం





వల్ల గుమ్మళ్ళదొడ్డి, అచ్యుతాపురం, బావాజీపేట, వెదురు పాక గ్రామాలలో సుమారు 20,000 మంది ప్రజలు ఆందోళన చెందుతూ అనారోగ్యాలు పాలవుతున్నారు అంతేకాకుండా శబ్దకాలుష్యంతో రాత్రి సమయాల్లో నిద్రలేని పరిస్థితితులు, భూగర్భ జలాలు కలుషితం అయ్యే పరిస్థితి ఎంతో ఉందని ఈ సమస్యను తక్షణం పరిష్కరించి ప్రజల ప్రాణాలు కాపాడాలని బాధితుల పక్షాన సమస్య పరిష్కరించాలని ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న పాటంశెట్టి శ్రీదేవి సూర్యచంద్ర, మరోతి శివగణేష్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీక్షా శిబిరం వద్దకు వచ్చిన ఆర్డిఓ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఉన్నతాధికారులకు, పారిశ్రామిక శాఖ ఉన్నతాధికారులకు, పోలీస్ ఉన్నతాధికారులకు తక్షణం సమస్య పరిష్కరించాలని ప్రజలందరి కష్టాలు తెలియజేశారు. సమస్య పరిష్కరించకుండా అధికారులు, పాలకులు కాలయాపన చేయడం సరి కాదని విజ్ఞప్తి చేశారు. సిఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ , ఎంపీ తంగెళ్ళ ఉదయ శ్రీనివాస్ స్పందించి సమస్య పరిష్కరించి ప్రజల ఆరోగ్యం కాపాడాలని కోరారు.

## ఉపాధి పనులు కల్పిస్తాం – వలస వెళ్లొద్దు

**హొళగుంద అక్టోబర్ 24 సూర్య న్యూస్:** మండలంలోని పలు గ్రామాలలో కూలీ పనులు లేక రైతు కూలీలు ప్రజలు వలస వెళుతున్నారని, అలాంటి వలస వెళ్లే కూలీలకు మరియు



ప్రజలకు ఉపాధి సిబ్బంది ఆయా గ్రామాలలో పర్యటించి వలసలు వద్దు ఉపాధి పనులు కల్పిస్తామంటూ వారికి అవగాహన కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలోని స్థానిక అయోధ్య నగర్ వద్ద ఫీల్డ్ అసిస్టెంట్ మంజునాథ్ కాలనీలో పర్యటించి వలస వెళ్లే కూలీలకు వెంటనే వలసలను ఆపి ప్రభుత్వం ద్వారా ఉపాధి పనులను కల్పించేలా చర్యలు తీసుకుంటామంటూ ప్రజలకు విన్నవించారు. అంతేకాకుండా ప్రస్తుతం త్వరలోనే ఉపాధి పనులలో భాగంగా హార్టికల్చర్ వంకల పూడిక తీత పనులు జరుగుతున్నాయని వాటిలో వారికి పనులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అందుచేత ప్రజలు కూలీలు ఎవరూ కూడా వలస వెళ్లకుండా ఉన్న గ్రామంలోనే ఉపాధి అవకాశాలు పొందేలా చర్యలు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు.

## పంచాయతీ సిబ్బందితో ప్రత్యేక సమావేశం

**యాడికి అక్టోబర్ 24 సూర్య న్యూస్** మండలంలోని పంచాయతీ కార్యదర్శులతో ఈ ఓ ఆర్ డి శశికళ స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు సమావేశం ఏర్పాటు చేసి 2024



25 సంవత్సరానికి సంబంధించిన పారిశుధ్య సమస్యలు, వాటర్ ట్యాంక్‌ల క్లీనింగ్ మరియు క్లోరినేషన్, అంతేగాక ఇంటి పన్ను వసూళ్లకు సంబంధించిన పలు అంశాలపై సెక్రటరీలతో సమావేశం నిర్వహించడం జరిగింది. ప్రతి పంచాయతీలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత మనపై ఉందని ప్రభుత్వ అభివృద్ధి పనులకు ఇంటి పనులు పశువులు అంతే ముఖ్యమని అధికారులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా ఉన్న పంచాయతీ కార్యదర్శులు సంబంధిత అధికారులు పాల్గొనడం జరిగింది.

# రెవెన్యూ కార్యాలయాన్ని నిర్లక్ష్యపు అధికారులపై చర్యలు తీసుకోవాలి

### 5 సం. దాటిన వీఆర్వోలను మండలం నుండి బదిలీ చేయాలి...ఉమ్మడి తూ.గో. సమాచార హక్కు సంఘం జిల్లా కన్వీనర్

**తూర్పుగోదావరి/ గోకవరం అక్టోబర్ 24 సూర్య న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో ఇచ్చిన ఫిర్యాదులు ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లకుండా నిర్లక్ష్యం వహిస్తున్న గోకవరం మండల రెవెన్యూ అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని జై భారత్ జై ఆంధ్ర సమాచార హక్కు సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కన్వీనర్ బత్తిన రామకృష్ణ జిల్లా కలెక్టర్ ను మీడియా పరంగా కోరారు. సోమవారం గోకవరం లో మీడియకు ఒక ప్రకటన విడుదల చేస్తూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజా సమస్యల పరిష్కార వేదిక అంటూ గ్రీవెన్స్ ని పేరు మార్పు చేసి ప్రజా సమస్యలపై సీరియస్ గా పనిచేసేలా ఆదేశాలు జారీ చేసిన సంబంధిత ఆదేశాలను గోకవరం రెవెన్యూ శాఖ అధికారులు లెక్కచేయకపోవడం పట్ల ప్రభుత్వాన్ని అవహేళన చేయడం గానే అవుతుందేమో అని ఈ విషయంపై సంబంధిత జిల్లా కలెక్టర్ తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఇచ్చిన అర్జీలను ఆన్లైన్ చేయకుండా నెలలు తరబడి అలా పక్కన పడవేయడం వెనక ఆంతర్యం ఏమిటని ఆయన



ప్రశ్నించారు. కనీసం ఇచ్చిన అర్జీలు కూడా ఆన్లైన్ చేయకపోవడం ఇక్కడ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం కాదా అని ప్రశ్నించారు. ఇంత నిర్లక్ష్యంగా ఉన్న గోకవరం రెవిన్యూ అధికారులపై చర్యలు ఎందుకు తీసుకోవాలని బత్తిన రామకృష్ణ జిల్లా కలెక్టర్ ను మీడియా పరంగా కోరారు. గోకవరం మండలంలో ఐదు సంవత్సరాలు పూర్తి చేసిన గ్రామ రెవెన్యూ అధికారులను తక్షణం బదిలీ చేయాలని పైగా సొంత మండల పరిధిలో ఉంటున్న అధికారులను స్థానికంగా ఉండకూడదు అని నిబంధన ఉన్న సొంత మండలంలోని పనిచేయడం తో కార్యాలయంలో పలు ఇబ్బందులు ఎదురవుతున్నాయని అలాంటి వాళ్ళని తక్షణం బదిలీ చేయాలని ఆయన కోరారు. మండల ప్రజల సమస్య పరిష్కారం కోసం ఇచ్చిన అర్జీలు ఆన్లైన్ చేయకుండా పక్కన వదిలేసిన వెళ్ళిపోయిన అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గత నాలుగు వారాల క్రితం ప్రభుత్వ భూములు కబ్జా అవుతున్నాయని ఫిర్యాదు చేసిన నేటికీ ఆ ఫిర్యాదును ఆన్లైన్ చేయకపోవడం, అదేవిధంగా రంప ఎర్రం పాలెం గ్రామానికి చెందిన మరో వ్యక్తి తన సమస్యను ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కామరాజుపేట రెవెన్యూ పరిధిలో ఉన్న భూమి ఏడో తేదీన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు ఇచ్చిన 14 వ తేదీన ఇచ్చినట్లు ఆన్లైన్ చేయడం ఏమిటని, గోకవరం పంచాయతీ వీర్లంక పల్లి గ్రామానికి చెందిన ఒక వ్యక్తి రెండు వారాలు ఆ గ్రామానికి చెందిన కొన్ని సమస్యలపై ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేసిన నేటికీ ఆన్లైన్ చేయక పోవడం ఏమిటని అసలు ఆన్లైన్ చేయకపోవడం వెనక అంత ఇంట్రెస్ట్ ఏంటని సమాచార హక్కు చట్టం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కన్వీనర్ బత్తిన రామకృష్ణ ప్రశ్నించారు. ఈ విషయంపై కలెక్టర్ కలిసి లిఖిత పూరకంగా ఫిర్యాదు చేయనున్నట్లు సమాచార హక్కు సంఘం కన్వీనర్ బత్తిన రామకృష్ణ మీడియాకు తెలిపారు.

## భాజపాలో చేరిన కావలి వస్త్ర వ్యాపార వేత్త అమరా వెంకట సుబ్బారావు

**కావలి అక్టోబర్ 24 సూర్య న్యూస్** భారతీయ జనతా పార్టీ కావలి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం ఆధ్వర్యంలో కావలి పట్టణానికి చెందిన వస్త్ర వ్యాపారవేత్త



అమర వెంకట సుబ్బారావు భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ కావలి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం మాట్లాడుతూ కావలి వస్త్ర వ్యాపారవేత్త అమర వెంకట సుబ్బారావు మరియు అనుచర గణం భారతీయ జనతా పార్టీలో చేరడం శుభపరిణామం అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిజెపిలో చేరుతున్నారని అన్నారు. దేశ ప్రజలకు సమర్థ పాలన అందిస్తున్న బిజెపిలో చేరాలని పిలుపునిచ్చారు . ఇప్పటివరకు కావలి పట్టణంలో పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు డ్రైవ్ నిర్వహించామని తెలిపారు. కావలి మున్సిపాలిటీ పరిధిలో సుమారు 6000 ప్రాథమిక సభ్యత్వాలు నమోదు చేయడం జరిగిందని అన్నారు తెలిపారు. ఈ సందర్భంగా అమర వెంకట సుబ్బారావు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో చేరడం సంతోషంగా ఉందని తెలిపారు. దేశ ప్రజలకు సమర్థవంతమైన పాలన అందిస్తున్న బిజెపిలో చేరినందుకు ఆనందంగా ఉందని అన్నారు. కావలి పట్టణంలో భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి అసెంబ్లీ కన్వీనర్ సివిసి సత్యం, పట్టణ ప్రధాన కార్యదర్శి మంద కిరణ్ కుమార్, జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి మంద శ్రీనివాసులు, వాయిగండ్ల సుధీర్, కిసాన్ మోర్చా పట్టణ ప్రధాన కార్యదర్శి మంగమూరి వెంకట్ రెడ్డి, దేవాండ్ల రాకేష్, అమర వెంకట సుబ్బారావు మిత్రబృందం మింటా ఉదయ భాస్కర్, చలవాది మురళీకృష్ణ, మింటా వెంకట సత్యనారాయణ గురుజాల వెంకట రవి కుమార్, పచ్చి పులుసు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## రాయలచెరువులో రైతు సేవా కేంద్రంలో శిక్షణా కార్యక్రమం

**యాడికి అక్టోబరు 24 సూర్య న్యూస్** మండలంలోని రాయలచెరువు రైతు సేవా కేంద్రంలో సిబ్బందికి ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీ మద్దిలేటి అధ్యక్షతన శిక్షణా కార్యక్రమం




నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి మహ బూబ్బాష పేర్కొన్నారు. ఈ సందర్భంగా మద్దిలేటి మాట్లాడుతూ తరచుగా పొలాలను సందర్శించి పంటలలో వచ్చే తెగుళ్లు, పురుగు సమస్యలపై ఎప్పటి కప్పుడు రైతులకు సలహాలు ఇవ్వాలని, తెలియని పక్షంలో సంబంధిత యాప్ లో నమోదు చేసినట్లయితే శాస్త్రవేత్తల ద్వారా రైతులకు నేరుగా సమస్యకు సలహా ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు. ఈ అవకాశాన్ని అందరూ వినియోగించు కోవాలని తెలియజేశారు. ఈ సి యాప్ ఎలా పని చేస్తుందో రైతు సేవ కేంద్రం సిబ్బందికి పూర్తి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రం సిబ్బంది మరియు జహిరూన్ వ్యవసాయ విస్తరణ అధికారి హాజరు కావడం జరిగింది.

## ఆలయ ట్రస్ట్ బోర్డ్ లలో నాయి బ్రాహ్మణ నియామకం పట్ల హర్షం

**విజయవాడ అక్టోబర్ 24 సూర్య న్యూస్** రాష్ట్రంలోని అన్ని దేవాలయాల ట్రస్ట్ బోర్డులలో నాయి బ్రాహ్మణ కూడా సభ్యులుగా నియమించనున్నట్టు క్యాబినెట్ సమావేశాలు




నిర్ణయించడం పట్ల ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం గురువారం ఒక ప్రకటనలో వర్షం వ్యక్తం చేసింది . ఇప్పటివరకు నాయి బ్రాహ్మణులు ఉపయోగించుకోవటం మినహా వారిని గుర్తించిన ఘనత తెలుగుదేశం పార్టీకే చెందుతుందని ఆ సంఘం ప్రధాన కార్యదర్శి అన్నవరపు బ్రహ్మయ్య ఆ ప్రకటనలో వ్యాఖ్యానించారు . అధికారంలోకి వచ్చి వంద రోజులు కూడా గడవకుండానే కేశఖండన శాల లో పనిచేస్తున్న నాయి బ్రాహ్మణులకు కనీసం టికెట్ 40 రూపాయలకు పెంచడం , నెలకు కనీసం 20 వేల రూపాయలు అందే విధంగా చర్యలు తీసుకోవడం ద్వారా బీసీల పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఉన్న అభిమానం తెలుస్తోందని ఆయన వ్యాఖ్యానించారు.

## ఫ్రెండ్లీ పోలీస్ కార్యక్రమం ద్వారా ప్రజలతో సత్సంబంధాలు

### కడియం పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఎస్పీ నరసింహ కిషోర్


**రాజమహేంద్రవరం/ కడియం అక్టోబర్ 24 సూర్య న్యూస్:** ఫ్రెండ్లీ పోలీస్ కార్యక్రమంలో ద్వారా ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండి, వారికి అవసరమైన సహాయ సహకారాలు




అందించాలని, గ్రామాలలో శాంతిభద్రతలు ఉండే విధంగా చర్యలు చేపట్టాలని తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ సూచించారు. సాధారణ తనిఖీల్లో భాగంగా గురువారం ఆయన సౌత్ జోన్ డిఎస్పి ఎస్ భవ్య కిషోర్ తో కలిసి కడియం పోలీస్ స్టేషన్ ను తనిఖీలు చేశారు. పోలీస్ స్టేషన్ చుట్టుపక్కల పరిసరాలను, రిసెప్షన్ కౌంటర్, స్టేషన్ రికార్డులను పరిశీలించారు. నమోదైన కేసుల పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేసులకు సంబంధించి సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఫ్రెండ్లీ పోలీస్ కార్యక్రమం ద్వారా గ్రామాలలో ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలని అన్నారు. పోలీస్ స్టేషన్ లో పెండింగ్ లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, శాంతి భద్రతలకు భంగం కలగకుండా ప్రతి ఒక్కరూ విధులు నిర్వర్తించాలన్నారు. అలాగే మద్యం, గంజాయి, నాటుసారా అక్రమ రవాణను నియంత్రించాలని సూచించారు. జాతీయ రహదారిపై బ్లాక్ స్పాట్లను గుర్తించి ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక ఏర్పాటు చేయాలని సూచించారు. సాయంత్రం వేళల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించి ప్రమాదాలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పాఠశాలలు, నర్సరీలోనూ మహిళా రక్షణ చట్టాలపై వివరించి వారికి రక్షణగా పోలీస్ వారు అండగా ఉన్నారని ధైర్యం కల్పించాలని పేర్కొన్నారు. అలాగే వేమగిరి జంక్షన్ వద్ద జాతీయ రహదారిపై ఏర్పాటుచేసిన అవుట్ పోస్టులో 24 గంటలు విధులు నిర్వహించేలా పోలీసు సిబ్బందిని నియమించాలని కడియం సిఐ ఏ వెంకటేశ్వరరావును ఆదేశించారు. సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, వాటిని పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. గ్రామాల్లో క్రైమ్ రేట్ తగ్గించే విధంగా సిబ్బంది పని చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కడియం ఎస్ఐలు దుర్గాప్రసాద్, ధనలక్ష్మి ప్రసన్న, పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నాడీ వ్యవస్థ అభివృద్ధికి అయోడిన్ కీలకం: డాక్టర్ చేవూరు చిన్న

**కావలి అక్టోబర్ 24 సూర్య న్యూస్** అయోడైజ్డ్ ఉప్పు తీసుకోవడం వలన థైరాయిడ్ బారిన పడకుండా ఇది దోహదపడుతుందని ది పూర్ పీపుల్స్ వాలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షులు డాక్టర్ చేవూరు చిన్న అన్నారు.నెల్లూరు జిల్లా కావలి పట్టణంలోని 5వ వార్డు గిరిజన కాలనీలో అంగన్వాడి కేంద్రంలో ప్రజా ప్రగతి ట్రస్ట్ తిరుపతి, న్యూట్రిషన్ ఇండియా మరియు గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ సహకారంతో ది పూర్ పీపుల్స్ వాలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షులు డాక్టర్ చేవూరు చిన్న ఆధ్వర్యంలో ప్రపంచ అయోడిన్ లోపం దినోత్సవం కార్యక్రమము నిర్వహించారు. పై కార్యక్రమంలో అయోడిన్ వినియోగం యొక్క ప్రాముఖ్యత మరియు ఆరోగ్యంపై దాని ప్రభావం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ యం. కృపమ్మ మాట్లాడుతూమానవుల సాధారణ ఎదుగుదల మరియు అభివృద్ధికి ఆహారంలో అయోడిన్ తీసుకోవడం ఆవశ్యకత మరియు శరీరంలో దాని లోపం పుట్టకముందే ప్రారంభమయ్యే పరిణామాలు, పిల్లల మానసిక ఆరోగ్యానికి మరియు తరచుగా వారి మనుగడకు హాని కలిగించే తీవ్రమైన




అనారోగ్యాలకు ఎలా దారితీస్తుందో వివరంగా తెలియజేసారు.గర్భధారణ సమయంలో అయోడిన్ యొక్క తీవ్రమైన లోపం వలన మృత జన్మ, ఆకస్మిక అబార్షన్, క్రెటినిజం మరియు మెంటల్ రిటార్డేషన్ వంటి పుట్టుకతో వచ్చే అసాధారణతలు సంభవిస్తాయని ఆమె అన్నారు.ఐసిడిఎస్ సూపర్వైజర్ పి విజయలక్ష్మి మాట్లాడుతూ అయోడిన్ లోపాన్ని నివారించడానికి పాలు, మాంసం, గుడ్లు, తృణధాన్యాలు, ధాన్యాలు, ఉప్పు, కూరగాయలు మరియు పండ్లు మొదలైన అయోడిన్ మూలాలను తగిన పరిమాణంలో రోజువారీ ఆహారంలో చేర్చాలని ఆమె అన్నారు.అయోడిన్ లోపాన్ని నివారించేందుకు చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు.అంగన్వాడి వర్కర్ సి హెచ్. పద్మకుమారి మాట్లాడుతూ అయోడిన్ లోపంతో గర్భస్రావం, మృత శిశు వు జననం,అతి తక్కువ బరువుతో పిల్లల జన చోటుచేసుకుంటాయన్నారు. అయోడిన్ ఉన్న ఉప్పును వాడి దీన్ని అధిగమించవచ్చని ఆమె అన్నారు. పై కార్యక్రమంలో గోడపత్రికను విడుదల చేశారు.అనంతరం అయోడైజ్డ్ ఉప్పు పై ర్యాలీ నిర్వహించారు పై కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

### రహదారుల నిర్మాణపు పనులను అడ్డుకుంటే

# చట్టపరమైన చర్యలు తప్పవు

**జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ హెచ్చరిక**

**పుట్టపర్తి** : జిల్లాలో జరుగుతున్న గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ప్రెస్ ,హైవే మరియు రైల్వే పనులను ఉద్దేశపూర్వ కంగా ఎవరైనా అడ్డుకుంటే చట్టపరమైన చర్యలుతప్పవని జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ హెచ్చరించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తో కలిసి గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ప్రెస్ ,హైవే మరియు రైల్వే లైన్ పనుల పురోగతిపై సంబంధిత శాఖ అధికారులతో సమీక్ష సమా వేశం నిర్వహించి పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న నేషనల్ హైవే మరియు రైల్వే నిర్మాణపుపనులను వేగ వంతం చేసి వీలైనంత త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ ఆదేశించారు. ఇదివరకే భూసేకరణ చేసిన నేపథ్యంలో ఏవైనాసమస్యలు ఉన్నట్లయితే తనదృష్టికి తీసుకురావాలనిసూచించారు. పరిహారం చెల్లింపు విషయంలో రైతులకు ఎలాంటి అన్యాయం జరగకూడదని తెలిపారు. కోర్టు కేసులపై దృష్టిని సారించి పరిష్కార మార్గాల చర్యలు తీసుకోవాలని అన్నారు. పూర్తిస్థాయిలో పరిహారం అందించినప్పటికిని రహదారి నిర్మాణంలో ఆటంకాలు ఎదురైతే క్షేత్రస్థాయిలో సంబంధిత ఆర్డీవోలు, తాసిల్దారులు ప్రత్యేక చొరవ తీసుకొని సమస్యలను పరిష్కరించాలన్నారు. అలాగే నిర్మాణపు పనులు, భూ నష్టపరిహారం నకు సంబంధించి నేషనల్ హైవే ,రైల్వే శాఖ అధికారులకు తగినంత సమన్వయ సహకారాలు అందించి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నష్టపరిహారం చెల్లించిన భూముల్లో నిబంధనల మేరకే పనుల ప్రారంభించాలని ఆదేశించారు. అవసరమైనచోట్లపనుల్లో తొలగించే ప్రక్రియ కార్యక్రమాన్ని ముందస్తుగా నోటీసులు జారీ చేసిచర్యలుతీసుకోవాలన్నారు అక్టోబర్ 31 లోగా పెండింగ్ పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సోమందేపల్లి రైల్వే లైన్ నిర్మాణపు పనులకు సంబంధించి మలుగూరు పాలసముద్రం రైతులకు చెల్లించవలసిన నష్టపరహారపు పనులు పూర్తి చేసి పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టు పనులను త్వరలో పూర్తి చేయాలన్నారు. 342–2 ప్యాకేజీకి సంబంధించి గోరంట్ల మండలం బుదిలి గ్రామంలో పాఠశాల భవనం కొద్దిగా రోడ్డు నిర్మాణం కొరకు పోతున్న కారణంగా దీనిపై ఎన్ హెచ్ అధికారులు మరియు తాసిల్దార్ తీసుకొని సమస్యను పరిష్కరించాలన్నారు. బెంగళూరు– కడప– విజయవాడ రహదారి నిర్మాణం విషయంలో ముదిగుబ్బ మండలం మలకవేముల గ్రామంలో ఉన్న సమస్య విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని ధర్మవరం ఆర్డీవో నేషనల్ హైవే అధికారులను ఆదేశించారు. ఈ నెల చివరిలోగా ఎక్కడైతే ఖాళీగా ఉన్న రోడ్డు కు పోయే ప్రభుత్వ పట్టా భూముల సమస్యలను నేషనల్ హైవే ప్రాజెక్టు డైరెక్టర్ మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారికి భూమిని అప్పగించే విధంగా సంబంధిత ఆర్డీవోలు తాసిల్దార్ లు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. నేషనల్ హైవే 716 ప్యాకేజి బి. కొత్తపల్లి గోరంట్ల కు సంబంధించి రెడ్డివారిపల్లిరైతులకువీలైనంత త్వరగా నష్టపరిహారం అందించాలని సంబంధిత ఆర్డిఓకు తాసిల్దార్లను ఆదేశించారు. ముఖ్యంగా బెంగళూరు – కడప విజయవాడ ప్రాజెక్టు డైరెక్టర్ నేషనల్ హైవే వారి తరఫున ప్రభుత్వానికి పంపుతున్న నివేదికల్లో వాస్తవ విషయాలను సక్రమంగా సమర్పించాలని ఆదేశించారు. తలుపుల మండలం లో చాలామందికి భూనష్టపరిహారం అందలేదని ఫిర్యాదులు వస్తున్నందున కదిరి ఆర్డీవో, తలపుల తాసిల్దార్ లు ఈ విషయంలో వెంటనే స్పందించి నష్టపరిహారాన్ని వెంటనే చెల్లించే దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. నేషనల్ హైవే 342–1 కు సంబంధించి ముదిగుబ్బ మండలంలోని మంగళ మడక లో స్మశాన వాటిక సమస్య ఉన్న కారణంగాప్రత్యామ్నాయ స్థలం కేటాయింపుకు చర్యలు తీసుకోవాలని ధర్మవరం ఆర్డీవో మరియు తాసిల్దారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ,పెనుగొండ ఆర్డిఓ ఆనంద్, కదిరి ఆర్డిఓ శర్మ, ధర్మవరం ఆర్డీవో మహేష్ సంబంధిత తాసిల్దారులు భూసేకరణ విభాగం సునీల్ అసిస్టెంట్ అసిస్టెంట్ మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.





### శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీని

## మర్యాదపూర్వకంగా కలిసిన, నూతన ఎస్ఐ

**పుట్టపర్తి** : కదిరి సబ్ డివిజన్లోని తలుపుల నూతనంగా ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరించిన నరసింహులు , కాన్ఫరెన్స్ హాల్లో గురువారం జిల్లా ఎస్పీ వి.రత్న ఐపీఎస్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. పట్నం ఎస్ఐగా పనిచేస్తున్న నరసింహులు బదిలీపై తలుపులకు వెళ్లారు. అసాంఘిక కార్యకలాపాలు అడ్డుకట్టు వేసే విధంగా చర్యలు చేపట్టాలని ఎస్పీ తలుపుల నూతనంగా భాధ్యతలు చేపట్టిన ఎస్. ఐ నరసింహులు కు సూచించారు.



### రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో సత్య సాయి జిల్లాలో

## మనోబంధు సేవలు ప్రారంభం

**ధర్మవరం** : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శ్రీసత్యసాయి జిల్లా శాఖ ఆధ్వర్యంలో, బుద్ధిష్ట్ కల్చరల్ సొసైటీ అధ్యక్షులు పిల్లా కుమారస్వామి అధ్యక్షతన, కడప జిల్లా మనోబంధు కన్వీనర్ శివారెడ్డి సలహాలతో బత్తలపల్లి ఆర్ డి టి ఆసుపత్రి ప్రాంగణం నందు రహదారి మానసిక బాధితుల పునరావాస కార్యక్రమాలు గురువారం ప్రారంభించారు. ఈ సేవా కార్యక్రమాలకు సత్యసాయి జిల్లా కన్వీనర్ గా సత్య నిర్ధారణ ఎంపికయ్యారు. కడప ప్రభుత్వ మానసికవైద్యశాల నందు గత కొన్ని నెలల నుండి చికిత్స పొందుతున్న రహదారి మానసిక బాధితునికి ప్రత్యేక చికిత్సల నిమిత్తం ఆర్డిటి ఆస్పత్రి నందు చేర్పించడం ద్వారా మన బంధు సేవలు ప్రారంభమైన జిల్లా రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ పోలా ప్రభాకర్ తెలిపారు.ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ సత్యసాయి జిల్లాలో ఎవరైనా మానసిక బాధితులు ఉంటే 949401 8465 అనే నెంబర్ కు ఫోన్ చేసి సంబంధిత సమాచారం మా కన్వీనర్ సత్య నిర్ధారణకు తెలియజేయమనితెలిపారు. అలాగేకుమారస్వామి మాట్లాడుతూ బత్తలపల్లి నాలుగు రోడ్ల కూడలి అందరికి అనువుగా ఉంటుంది ఇక్కడ రెడ్ క్రాస్ వారు మనోబంధు వైద్యశ్రమం ఏర్పాటు చేస్తే ఆంధ్ర ప్రదేశ్ లోని రహదారి మానసిక బాధితులకు చికిత్సలు అనంతరం ఇక్కడ చేర్చవచ్చునని తెలియజేసారు.ఈ కార్యక్రమం లో రెడ్ క్రాస్ ధర్మవరం ఉప శాఖ చైర్మన్ డాక్టర్ నరసింహులు, కార్యదర్శి శివయ్య, లైఫ్ నెంబర్ కొండయ్య, నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.



# ఎంపీడీవో కు వినతి పత్రం

**ప్రొద్దుటూరు అక్టోబర్ 24 సూర్య న్యూస్** కొత్తపల్లి పంచాయతీలో రియల్ ఎస్టేట్ వెంచర్ దారులు కాలువలను బూచి వెంచర్లు వేస్తున్నారు నీలాపురం రోడ్లో ఒక ప్రైవేట్ వెంచర్ ఎటువంటి అనుమతి లేని వెంచర్ ఖాదర్ బాద్ గ్రామ వెనకాల పోవు కాలువను పూడ్చి చిన్న పైప్ లైన్ వేసి రోడ్డు వేయడం జరిగినది అదేవిధంగా శ్రీనిధి పాల కేంద్రం వారు కూడా అదే కాలువలలో వేస్ట్ వాటర్ వేయడం జరుగుతున్నది దీనివలన ఖాదరాబాద్ ప్రజలు వర్షం వస్తే ఈ కాలువ వేస్ట్ వాటర్ వర్షంనీరు కలిసి ఖాదరాబాద్ గ్రామంలోకి డ్రైనేజ్ వాటర్ రావడం జరుగుతున్నది. అదేవిధంగా కొత్తపల్లె పంచాయతీ ఆఫీస్ వెనకాల ఒక కాల్వ పూడ్చి చేయడం జరిగినది. అదేవిధంగా ఆటోనగర్ దగ్గర. చైతన్య స్కూల్ దగ్గర ఒక కాలువను పూడ్చి సిసి రోడ్డు వేయడం జరిగినది అదేవిధంగా మండి మర్చంట్ దగ్గర ఒక కాలువను పూడ్చి వేయడం జరిగినది. ఇలా కొత్తపల్లె పంచాయతీలో చాలా పంట కాలువలను పూడ్చి వేయడం జరిగినది జనాభా పెరిగి మురికి నీరు పోక.. వర్షం వస్తే ఇండ్లలోకి ప్రవహిస్తున్నాయి ఈ రియల్ ఎస్టేట్ వెంచర్స్ వారి ద్వారా చాలా మంది ప్రజలు ఇబ్బందులు ఏర్పడుతున్నారు అధికారులు వీటిని పరిష్కరించవలసిందిగా కోరుకుంటున్నాం. అదేవిధంగా ఎన్జీవో కాలనీలో ఏడున్నర సెంటర్లో ఐదు అంతస్తులు అపార్ట్మెంట్స్ వేస్తున్నారు వీటికి ఎటువంటి షెడ్ బ్యాగ్స్ వదలడం లేదు వీటి వలన రాబోయే రోజుల్లో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి కనుక వీటి మీద చర్యలు తీసుకున్న వలసిందిగా కోరుచున్నాము. అదేవిధంగా 1 ఎకరా. 2 రెండు ఎకరాలలో భూమి కొని రియల్ ఎస్టేట్ చేస్తున్నారు వీరు పంచాయతీకి వదలవలసిన పది పర్సెంట్ స్థలం కూడా వదలకుండా అక్రమ వెంచర్స్ వేస్తున్నారు వీరికి పంచాయతీ అధికారులు సహకారాలు కూడా అందిస్తున్నారు. వీరి మీద చర్యలు తీసుకొని పంచాయతీకి రావలసిన ఆదాయాని గండి కొడుతున్నారు.పంచాయతీకి ఉపయోగపడే విధంగా అధికారులు చర్యలు తీసుకున్న వలసిందిగా కోరుచున్నాము. ఇందులో టిడిపి బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సుంకర వేణుగోపాల్. బీసీ నాయకుడు మహేష్ కుమార్.. ఎస్సీ నాయకుడు బాలరాజు మిగతా టిడిపి నాయకులు పాల్గొన్నారు.



### విజన్ హై స్కూల్ నుండి రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు

## ఎంపికైన విజన్ విద్యార్థి



**యాడికి అక్టోబర్ 24 సూర్య న్యూస్** మండలంలోని విజన్ హైస్కూల్ విద్యాసంస్థ కి చెందిన కే.జ్యోతి బ్యాడ్మింటన్ రాష్ట్ర స్థాయి పోటీలకు అండర్ –17 విభాగంలో ఎంపిక కావడం జరిగింది.గురువారం జిల్లా స్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనపరచి రాష్ట్ర స్థాయికి అనంతపురం జిల్లా తరపున ఆడనుంది.ఆమె విజయం పట్ల తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

### ఏపీఈపీడీసీఎల్ కు

## జాతీయ అవార్డు

**అవార్డు అందుకున్న సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి, ఐఏఎస్**

**విశాఖపట్నం అక్టోబర్ 24సూర్య న్యూస్** ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్) మరో జాతీయ అవార్డును సొంతం చేసుకొంది. ఢిల్లీలో ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో ఈనెల 22 నుంచి 23వతేదీ వరకు 18వ




జాతీయ ఇంధన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సు లో ఇంధన రంగంలో వివిధ అంశాల్లో విశేష ప్రతిభ కనబరచిన సంస్థలకు '12వ ఇన్నోవేషన్ ఇంపాక్ట్ అవార్డ్స్ ఫర్ డిస్కమ్స్' పేరిట అవార్డులు ప్రదానం చేశారు. విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలందించేందుకు ఎన్నో ఆవిష్కరణలను రూపొందిస్తూ నిరంతరంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్న ఏపీఈపీడీసీఎల్ కు 'కేటగిరీ ఎఫ్ – ఇన్నోవేషన్ విత్ ఇంపాక్ట్ – లార్జ్ డిస్కమ్స్' కేటగిరీ లో అవార్డు లభించింది. న్యూఢిల్లీ లోని కన్నాట్ ప్లేస్, ది లలిత్ లో బుధవారం జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ఇండియన్ ఛాంబర్ అఫ్ కామర్స్ చైర్మన్ అనిల్ రాజ్జన్ చేతుల మీదుగా ఏపీఈపీడీసీఎల్ చైర్మన్ %డ% మేనేజింగ్ డైరెక్టర్ పృథ్వీతేజ్ ఇమ్మడి ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా సీఎండీ పృథ్వీతేజ్ మాట్లాడుతూ సంస్థ ఉద్యోగులు, సిబ్బంది ఉత్తమ పనితీరుకు నిదర్శనంగా సంస్థ జాతీయ అవార్డును సొంతం చేసుకుందని తెలిపారు. ఉద్యోగులు జవాబుదారీతనం, పారదర్శకతతో విధులు నిర్వహిస్తూ వినియోగదారులకు మరింత నాణ్యమైన సేవలందించడం ద్వారా సంస్థ మరెన్నో అవార్డులను అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సంస్థ అధికారులకు, సిబ్బందికి సీఎండీ అభినందనలు తెలియజేసారు.

### శ్రీశైల మల్లన్న హుండీ

## ఆదాయం రూ.2,58 కోట్లు

**శ్రీశైలం అక్టోబర్ 24సూర్య న్యూస్** శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మ వార్ల హుండీల ఆదాయాన్ని గురువారం లెక్కించినట్లు ఇన్చార్జి ఈవో చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. గత 28 రోజులలో భక్తుల సమర్పించిన కానుకల్లో రూ.2,58,56,737 నగదు రాబడి తోపాటు 379 గ్రాముల, 500 మిల్లీగ్రాముల బంగారం,8 కేజీల, 030 గ్రాముల వెండి,యూఎస్ఏ, కెనడా,మలేషియా,యూఏఈ, సింగపూర్తదితర దేశాల విదేశీ కరెన్సీ ఆదాయంగా చేకూరినట్లు పేర్కొన్నారు.



### హైదరాబాద్‌లో చెట్లను నరికితే భారీగా జరిమానా

**డెస్క్ అక్టోబర్ 24సూర్య న్యూస్** హైదరాబాద్ లో ఉన్న ప్రతి చెట్టును కాపాడేందుకు అటవీశాఖ వాల్టా చట్టాన్ని కఠినతరం చేస్తోంది. ఎవరైనా పార్కులో మొక్కలను తీసివేసిన, ఇంట్లో చెట్టు కొమ్మలను నరికినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేసింది.ఒకవేళ నిబంధనలను ఉల్లంఘించితే భారీగా జరిమానాలు విధిస్తామని వెల్లడించింది. వాల్టా చట్టం ప్రకారం తమ ఇంటి ఆవరణలోని చెట్టును ఎవరూ స్వయంగా నరికివేయకూడదు. వాటి వల్ల ఏమైనా ఇబ్బందులు ఉంటే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి.



### ఈ ఏడాది ఆరోసారి తెరచుకున్న శ్రీశైలం డ్యామ్ గేట్లు

**శ్రీశైలం అక్టోబర్ 24సూర్య న్యూస్** కృష్ణానది పరివాహక ప్రాంతాల నుండి శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతుంది.దీంతో డ్యాం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులకు చేరింది.ఈ క్రమంలో గురువారం ఉదయం 8 గంటల సమయంలో డ్యామ్ రేడియల్ క్రస్ట్ గేట్లలో ఒక గేటు ద్వారా నీటి విడుదలను జల వనరుల శాఖ అధికారులు ప్రారంభించారు. మరలా ఉదయం 10 గంటల తర్వాత మరో రెండు గేట్లు తెరచి మొత్తంగా మూడు గేట్ల ద్వారా 84 వేలకు పైగా క్యూసెక్కుల నీటిని నాగార్జున సాగర్ కు విడుదల చేస్తున్నారు.జూరాల,సుంకేసుల ప్రాజెక్టుల ద్వారా శ్రీశైల జలాశయానికి 1,96,177 క్యూసెక్కుల వరద నీరొచ్చి చేరుతోంది.మూడు గేట్ల ద్వారా 84,087 క్యూసెక్కులు,కుడి, ఎడమగట్టు జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి ద్వారా 67,773 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదలవుతుంది.గడచిన 24 గంటల వ్యవధిలో ఆంధ్ర పరిధిలోని కుడిగట్టు జల విద్యుత్ కేంద్రంలో 15.213 మిలియన్ యూనిట్లు, తెలంగాణ రాష్ట్ర పరిధిలోని ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రంలో 16.744 మిలియన్ యూనిట్ల విద్యుత్తును ఉత్పత్తి చేశారు.ఇందుకుగాను జలాశయం నుంచి 67,165 క్యూసెక్కుల నీటిని వినియోగించుకున్నారు.కాగా జలాశయం బ్యాక్ వాటర్ ద్వారా హెచ్ఎన్ఎస్ఎస్ కు 1,519 క్యూసెక్కులు,మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి 1,600క్యూసెక్కులు, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ కు 23,250 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.



# మహిళలపై దాడులు అరికట్టాలి

**ప్రొద్దుటూరు అక్టోబర్ 24 సూర్య న్యూస్** మహిళల జీవించే హక్కును కాపాడేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి నెలల పసిపాప నుండి ముసలి వాళ్ళ వరకు స్త్రీలు అత్యాచారాలకు గురైన సంఘటనలు లెక్క పెట్టలేనన్ని జరుగుతున్నాయి. ఇలా ఈ సంఘటనలు మీడియా ద్వారా బయటకు వచ్చినవి మాత్రమే బయటకు రానివి, చెప్పుకోలేనివి నిత్యం ఎన్నో జరుగుతున్నాయి. రిజిస్టర్ అయినవి, కానివి కలిసి ఊహించని సంఖ్యలో అత్యాచారాలు పెరుగుతున్నాయి. మా విశ్లేషణలో మహిళలపై ఈ సమాజం లో ఉన్న చిన్న చూపు ప్రధాన కారణం, మద్యం, డ్రగ్స్, పోర్న్ వెబ్ సైట్స్ ప్రభావాలు రెండో కారణం. వీటి ఫలితంగా అమ్మాయిల జీవితాలు పొత్తిళ్లలోనే చిదిమి వేయబడుతున్నాయి. వీటితోపాటు మానవ సంబంధాలు కూడా రోజురోజుకు హింసాపూరిత మవుతున్నాయి. తల్లితండ్రుల మధ్య, కొడుకులు కూతుళ్ళ మధ్య ప్రేమా వాత్సల్యం స్థానంలో కామం, హత్యలు పెరుగుతున్నాయి. అంతే కాదు జరిగిన వాటిలో పేదల నేరాలు మాత్రమే వంద శాతం బయటకు వస్తున్నాయి. వాళ్ళే జైళ్లకు వెళుతున్నారు. వారికే ఉరిశిక్షలు పడుతున్నాయి, వాళ్ళే ఎన్‌కౌంటర్లు చేయబడుతున్నారు. పుట్టుకతో ఎవరూ నేరస్తులు కారు. వారి చుట్టూ వున్న పరిస్థితులు వారిని నేరస్తులుగా తయారు చేస్తాయి. ఈ పరిస్థితుల్లో మద్యం, పోర్న్ వీడియోస్, డ్రగ్స్ వలన మహిళల జీవించే హక్కు హరించబడుతున్నది. ఈ పరిస్థితులు మారాలి. యువత దేశాభివృద్ధికి దోహదపడే విధంగా ఉండాలి. మహిళలకు యువతకు రక్షణ కల్పించాలని,విద్యాలయాల్లో మహిళా రక్షణ సెల్స్ ఏర్పాటు చేయాలనే డిమాండుతో మహిళా సంఘాలు మేధావులు కలిసి ఉమెన్ జేఏసీ గా ఏర్పడింది. తరపున కరపత్రం తీయడం జరిగింది. ప్రొద్దుటూరులోని స్కూల్స్,కళాశాలల్లో,ప్రజల్లో అవగాహన కల్పించేలా సదస్సులు నిర్వహించాలని నిర్ణయించుకున్నారు. అందులో భాగంగా ఈరోజు జనవిజ్ఞాన వేదిక కార్యాలయంలో కరపత్రం ఆవిష్కరణ జరిగింది. ఇందులో ఇన్నర్ వీల్ క్లబ్ మహిళావిభాగం నుండి భారతి, జనవిజ్ఞానవేదిక సమతా మహిళా విభాగం ఉషారాణి,సునీత,విరసం నుండి వరలక్ష్మి, రాయలసీమ మహిళా శక్తి లక్ష్మి దేవి, జమాతే ఇస్లాం మహిళావిభాగం నుండి రేహేనా,హసీనా, రాయలసీమ విద్యార్థి శక్తి నుండి హరిత, చైతన్య మహిళా సంఘం నుండి పద్మ, రాయలసీమ మహాసభ మహిళా విభాగం నుండి రుక్సాన పాల్గొన్నారు.

